ప్రజా రిపబ్లిక్
ప్రతి అక్షరం ప్రజల కోసం
RNI No:/2023/87888

పాత్రికేయులు కావలెను
తెలంగాణ, ఆంధ్ర రాష్ట్ర వ్యాప్తంగా వెలువడుచున్న
ప్రజా రిపబ్లిక్
తెలుగు దినపత్రికలో తెలుగు రాష్ట్రాలలో బ్యూరోలు ,
జిల్లా స్టాపర్లు, నియోజకవర్గ మరియు మండల స్థాయి
పాత్రికేయులు కావలెను.
ఆసక్తి గలవారు సంప్రదించండి
9948814188 9985876888

Published From Nandyal : Cerculated in Nandyal,Kurnool,Kadapa,tirupathi,Prakasam, Krishna,Guntur,Nellore and All Distircts

సంపుటి - 02 సంచిక -106 | పేజీలు - 08 | వెల - 03/- | సోమవారం 28 జూలై 2025

# కొత్త ఆలోచనలుంటే నాకు పంపండి..



**న్యూ ఢిల్లీ,, జులై 27 (రిపబ్లిక్ న్యూస్)** ప్రధాని నరేంద్ర మోదీ నెలవారీ కార్యక్రమం 'మన్ కీ బాత్' 124 ఎపిసోడ్‌లో జాతినుద్దేశించి మాట్లాడారు. విజ్ఞానం, క్రీడలు, సంస్కృతిక, భారత్ సాధించి విషయాలపై ఆయన మాట్లాడారు. ఇటీవల కాలంలో భారత్‌లో చాలా విశేషాలు చోటు చేసుకున్నాయని.. అవన్నీ ప్రతి భారతీయుడికి గర్వకారణమన్నారు. ఇటీవల శుభాన్షు శుక్లా ఐఎస్ఎస్‌కు వెళ్లి.. భూమిపైకి చేరుకోగానే దేశమంతా ఆనందంతో, గర్వంతో నిండిపోయిందని మోదీ పేర్కొన్నారు. చంద్రయాన్-3ని విజయవంతంగా ల్యాండింగ్ చేసిన మిగతా2లో...

# ఎన్ఆర్ఐలే రాష్ట్రానికి బ్రాండ్ అంబాసిడర్లు



**చంద్రబాబుపై ప్రపంచవ్యాప్తంగా ఉన్న విశ్వసనీయతే ఆంధ్రప్రదేశ్‌కు అతిపెద్ద పెట్టుబడి: సింగపూర్ లో నారా లోకేశ్**

**సింగపూర్ లో పర్యటిస్తున్న సీఎం చంద్రబాబు, లోకేశ్**

**తెలుగు డయాస్పొరాతో లోకేశ్ సమావేశం**

సింగపూర్ **, జులై 27 (రిపబ్లిక్ న్యూస్)** ఆంధ్రప్రదేశ్ పునర్నిర్మాణంలో ప్రవాస భారతీయులు (ఎన్ఆర్ఐలు) కీలక పాత్ర పోషించాలని, వారే రాష్ట్రానికి బ్రాండ్ అంబాసిడర్లుగా వ్యవహరించాలని రాష్ట్ర విద్య, ఐటీ, ఎలక్ట్రానిక్స్ శాఖల మంత్రి నారా లోకేశ్ పిలుపునిచ్చారు. మిగతా2లో...

# జన్మభూమి కోసం నిలవండి

## సింగపూర్ లో తెలుగువారికి చంద్రబాబు పిలుపు



**సింగపూర్ లో పర్యటిస్తున్న సీఎం చంద్రబాబు**

**తెలుగు డయాస్పోరాతో భారీ కార్యక్రమం**

**పెద్ద ఎత్తున హాజరైన తెలుగువారు**

**ఉత్సాహంగా ప్రసంగించిన చంద్రబాబు**



సింగపూర్ **, జులై 27 (రిపబ్లిక్ న్యూస్)** విదేశాల్లో స్థిరపడి... సంపద సృష్టిస్తున్న తెలుగు వాళ్లు జన్మభూమిని మరిచిపోకూడదని ఏపీ ముఖ్యమంత్రి చంద్రబాబు కోరారు. ఐదు రోజుల సింగపూర్ పర్యటనలో భాగంగా తొలి రోజున ఆదివారం స్థానికంగా ఉన్న వన్ వరల్డ్ ఇంటర్నేషనల్ స్కూల్ ప్రాంగణంలో తెలుగు డయాస్పొరా ఫ్రం సౌత్ ఈస్ట్ ఏషియా కార్యక్రమంలో పాల్గోన్నారు. ఈ కార్యక్రమానికి సింగపూర్ సహా మలేషియా, థాయ్‌ల్యాండ్, ఫిలిప్పీన్స్, ఇండోనేషియా దేశాల్లో స్థిరపడ్డ తెలుగు ప్రజలు హాజరయ్యారు. సీఎం సభా ప్రాంగణానికి రాగానే సభకు హాజరైన వారంతా లేచి నిలబడి హర్షధ్వానాలు చేశారు. మా తెలుగు తల్లి గీతాలాపనతో ప్రారంభమైన ఈ కార్యక్రమం ఆద్యంతం తెలుగుదనం ఉట్టిపడింది. ఈ కార్యక్రమంలో ముఖ్య అతిథిగా పాల్గొన్న చంద్రబాబు ఏపీలో జరుగుతున్న అభివృద్ధిని.. తన సింగపూర్ పర్యటన ఉద్దేశ్యాలను వివరించారు.

ఈ సందర్భంగా చంద్రబాబు మాట్లాడుతూ.. "ప్రపంచంలో మారుతున్న పరిణామాలను తెలుగు ప్రజలు అందిపుచ్చుకున్నారు. నాడు ఉమ్మడి రాష్ట్రంగా ఉన్నప్పుడు తెలుగుదేశం ప్రభుత్వం తెచ్చిన సంస్కరణలు తెలుగు ప్రజల జీవితాలను మార్చాయి. ప్రపంచవ్యాప్తంగా 120 పైగా దేశాల్లో తెలుగు ప్రజలు స్థిరపడ్డారు. ఏ దేశానికైనా వెళ్లి గట్టిగా తెలుగులో మాట్లాడితే, అక్కడున్న తెలుగు వారు ఓ పది నిమిషాల్లోనే పోగయ్యే పరిస్థితి వచ్చేసింది.
మిగతా2లో...



**పెట్టుబడులకు ఆంధ్రప్రదేశ్ అత్యంత అనుకూలం: చంద్రబాబు**

**డిఫెన్స్, ఎలక్ట్రానిక్స్, ఏరోస్పేస్, గ్రీన్ ఎనర్జీలో విస్తృత అవకాశాలు**

**సింగపూర్‌లో భారత హై కమిషనర్‌తో భేటీలో ముఖ్యమంత్రి చంద్రబాబు**

**సింగపూర్‌లో సీబీఎన్ బ్రాండ్‌కు ప్రత్యేక గుర్తింపు ఉందన్న హైకమిషనర్ శిల్పక్ ఆంబులే**

**ఏపీలో పెట్టుబడులకు సింగపూర్ కంపెనీలు ఆసక్తిగా ఉన్నట్టు వెల్లడి**

# ప్రభుత్వం నడపడానికి దమ్ముండాలి



## తెలంగాణ ఉన్నంతకాలం బీఆర్ఎస్ ఉంటుంది: కెటిఆర్

**భూపాలపల్లి,, జులై 27 (రిపబ్లిక్ న్యూస్)** భూపాలపల్లి నియోజకవర్గంలో నిర్వహించిన కార్యకర్తల సమావేశంలో బీఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్ కాంగ్రెస్ ప్రభుత్వం తీవ్ర విమర్శలు చేశారు. కాంగ్రెస్ పాలనలో రైతులు తీవ్ర ఇబ్బందులు పడుతున్నారని ఆయన అన్నారు. జయశంకర్ భూపాలపల్లి జిల్లాలో జరిగిన సభలో మాట్లాడిన కేటీఆర్, రైతులకు ఎంతో మేలు చేసిన కేసీఆర్ హయాంలో రూ.70 వేల కోట్ల మేర రైతుబంధు సాయం అందించామన్నారు. కానీ ఇప్పుడు ఓట్లు వచ్చినప్పుడు మాత్రమే రైతుబంధు వర్తిస్తోందని ఆయన ఆరోపించారు.తెలంగాణ ఉన్నంతకాలం బీఆర్ఎస్ కొనసాగుతుందని కేటీఆర్ మిగతా2లో...

# కాంగోలో చర్చి ప్రాంగణంలో దాడి..

## - 21 మంది మృతి



**కాంగో, , జులై 27 (రిపబ్లిక్ న్యూస్)** :తూర్పు కాంగోలో దారుణం చోటు చేసుకుంది. ఇస్లామిక్ స్టేట్ ప్రేరేపిత తిరుగుబాటుదారులు కొమండలోని క్యాథలిక్ చర్చి ప్రాంగణంలో దాడికి పాల్పడ్డారు. ఈ దాడిలో 21 మంది ప్రాణాలు కోల్పోయారు. పలు ఇళ్లు, దుకాణాలను తిరుగుబాటుదారులు తగలబెట్టారు. తెల్లవారు ఝామున 1 గంటల ప్రాంతంలో ఈ దుర్ఘటన జరిగింది. ఈ దాడికి పాల్పడింది అల్లైడ్ డెమెక్రాటిక్ ఫోర్స్‌కు మిగతా2లో...

# కలాం ఆలోచనలు యువతకు స్ఫూర్తిదాయకం..

## - మిస్సైల్ మ్యాన్‌కు మోదీ నివాళి..!


2లో

# సీఎం రేవంత్ రెడ్డిని కలిసిన జర్నలిస్ట్ రానా అయ్యూబ్..

**హైదరాబాద్,, జులై 27 (రిపబ్లిక్ న్యూస్)** : ప్రముఖ దర్యాప్తు జర్నలిస్ట్, రచయిత రానా అయ్యూబ్ నేడు తెలంగాణ ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డిని హైదరాబాద్‌లో కలిశారు. భారతదేశం సంబంధించిన రాజకీయ, సామాజిక అంశాలపై రాసే తన తదుపరి పుస్తకానికి సంబంధించిన సమాచారం సేకరణలో భాగంగా ఈ సమావేశం జరిగినట్లు సమాచారం.వాషింగ్టన్ పోస్ట్ అభిప్రాయ మిగతా2లో...



# సమాజాభివృద్ధి ప్రతి పౌరుని సామాజిక బాధ్యత

**- విధులు, బాధ్యతలను నిర్వర్తిం చకుండా హక్కులను అనుభవిం చలేరు**

**- 'హెచ్ ఎన్ ఎస్ చికిత్సాలయ్' ప్రారంభోత్సవంలో తెలంగాణ గవర్నర్ జిష్ణుదేవ్ వర్మ**




**హైదరాబాద్,, జులై 27 (రిపబ్లిక్ న్యూస్)** సమాజాన్ని అభివృద్ధి చేయడం సమా జంలోని ప్రతి పౌరుని సామాజిక బాధ్యత అని తెలంగాణ రాష్ట్ర గ వర్నర్ జిష్ణుదేవ్ వర్మ అన్నారు. అం దులో భాగంగా వివిధ వర్గాల సం ఘాలు, స్వచ్ఛంధ సేవా సంస్థలు ఎ వరి శక్తి మేరకు వారు సేవా కార్యక్ర మాలను కొనసాగించా లన్నారు. హర్యాణా నాగరిక్ సంఘ్ (హెచ్. ఎ న్.ఎస్ ) వారి సభ్యులతో పాటు మిగతా2లో...

ప్రజా రిపబ్లిక్
ప్రతి అక్షరం ప్రజల కోసం
RNI No.:2023/87888



# జన్మభూమి కోసం నిలవండి



ప్రపంచంలోని చాలా దేశాలకు తెలుగు వాళ్లు వెళ్లడమే కాదు.. ఆయా దేశాల్లోని స్థానికులకంటే ఎక్కువగా సంపాదిస్తున్నారు. అమెరికాలో ఉండే స్థానికులకంటే.. తెలుగు వారి తలసరి ఆదాయం చాలా ఎక్కువగా ఉంది. సత్య నాదెళ్ల లాంటి వాళ్లు మైక్రోసాఫ్ట్ లాంటి ప్రముఖ కంపెనీలకు సీఈఓలుగా ఉన్నారు. ప్రపంచంలోని చాలా కంపెనీలకు సేవలు అందిస్తూ... మన తెలుగు వాళ్లు వివిధ దేశాల్లో స్థిరపడ్డారు. సింగపూర్ లో 40 వేల మంది తెలుగు వాళ్లు నివాసం ఉంటున్నారు.

తెలుగు వాళ్లు ఏయే దేశాల్లో స్థిర పడ్డారో.. ఆ దేశం వారికి కర్మభూమి... అవకాశాలు కల్పించిన ఆ దేశాభివృద్ధి కోసం పని చేయాలి. అదే సమయంలో పుట్టిన గడ్డను తెలుగు వాళ్లు మరువకూడదు. భారతదేశం... ఆంధ్రప్రదేశ్ వారి జన్మభూమి. ఆ జన్మభూమి అభివృద్ధి కోసం తెలుగు వాళ్లు పనిచేయాలి. పెట్టుబడులు పెట్టాలి. అక్కడి పేదలకు చేయూత అందించాలి. భారతదేశంలో, ఆంధ్రప్రదేశ్ రాష్ట్రంలో ప్రజలు కట్టిన పన్నులతో మీరు ఈ స్థాయికి ఎదిగారు... ఎన్నో అవకాశాలు పొందారు. కాబట్టి జన్మభూమి అభివృద్ధికి కృషి చేయడం... పెట్టుబడులు పెట్టడం అనేది బాధ్యతగా తీసుకోవాలి. నేను ఏ దేశం వెళ్లినా... అక్కడి తెలుగు వారిని తప్పకుండా కలుస్తాను" అని సీఎం చెప్పారు.

"ఏపీ ముఖ్యమంత్రి చంద్రబాబు సింగపూర్ పర్యటన తొలిరోజున ఏపీఎన్ఆర్ టీ భాగస్వామ్యంతో ఏర్పాటైన తెలుగు డయాస్పొరా కార్యక్రమంలో పాల్గొన్నారు. సింగపూర్ తో పాటు, పొరుగున్న మరో ఐదు దేశాల నుంచి తెలుగు ప్రజలు భారీ ఎత్తున ఈ కార్యక్రమానికి హాజరుకావడంతో చంద్రబాబు సంతోషం వ్యక్తం చేశారు. ఈ సందర్భంగా ఆయన ఆసక్తికరంగా ప్రసంగించారు. "సింగపూర్ దేశం అంటే నాకు చాలా అభిమానం... గౌరవం. నీతి, నిజాయతీలకు సింగపూర్ దేశం నిలువెత్తు నిదర్శనం. ఈ దేశంలో అవినీతి తక్కువ. సింగపూర్ రోడ్ల మీద ఒక్క కాగితం ముక్క కూడా కన్పించదు. చాలా కాలం క్రితమే చెత్తను కూడా ఎనర్జీగా కన్వెర్ట్ చేసే విధానాన్ని సింగపూర్ ఆచరణలో పెట్టింది. అదే తరహా విధానాన్ని హైదరాబాద్ నగరంలో అమలు చేశాను. చాలా మంది రాజకీయ నేతలు సింగపూర్ వచ్చి ఎంజాయ్ చేసి వెళతారు. కానీ ఏపీ సీఎం మాత్రం ఇక్కడికి వచ్చి తాను చేసిన మంచి పనులను అమలు చేస్తున్నారని సింగపూర్ దేశ మాజీ ప్రధాని లీ క్వాన్ యూ చెప్పారు. ఇలాంటి సింగపూర్ ప్రభుత్వంతో ఏపీకి గ్యాప్ వచ్చింది.

నేను అడిగిన వెంటనే ఉచితంగా అమరావతి కోసం మాస్టర్ ప్లాన్ తయారు చేయడానికి సింగపూర్ ప్రభుత్వం అంగీకరించింది. సింగపూర్ ప్రభుత్వం చాలా దేశాల్లో టౌన్ షిప్ లు కట్టింది. కాబట్టి సీడ్ క్యాపిటల్ నిర్మాణం సింగపూర్ ప్రభుత్వానికే అప్పగించాను. కానీ 2019లో ప్రభుత్వం మారి సింగపూర్ ను తప్పు పట్టే పరిస్థితి తీసుకువచ్చారు. వాటిని సరిదిద్ది... రికార్డులు సరి చేయడానికే సింగపూర్ వచ్చాను. ఏపీ బ్రాండును సింగపూర్ లో తిరిగి నెలకొల్పడానికే వచ్చాను. మన రాష్ట్రంలో ఏ ఒక్కరు తప్పు చేసినా... తెలుగు వాళ్లే చేశారంటారు. ఆ అభిప్రాయాన్ని... సింగపూర్ ప్రభుత్వంలో, సింగపూర్ కంపెనీల్లో తొలగించేందుకు ప్రయత్నిస్తున్నాను. సింగపూర్ కు కలిగిన అసౌకర్యానికి బాధపడుతున్నానని వారికి చెబుతున్నాను.

సింగపూర్ ప్రభుత్వం మళ్లీ సీడ్ క్యాపిటల్ నిర్మాణానికి ముందుకు రాకపోవచ్చు. జరిగిన వాస్తవాలను మాత్రం వారికి తెలియచేస్తాను. 2019లో కూడా మన ప్రభుత్వమే కొనసాగి ఉంటే.. అమరావతి సింగపూర్ స్థాయికి చేరేది. కానీ 2019 ఎన్నికల్లో గ్యాప్ వచ్చింది. మళ్లీ ఇలాంటి పొరపాట్లు రాకుండా చూసుకోవాలి. ఈ బాధ్యత నా మీదే కాదు... మీ మీద కూడా ఉంది" అని చంద్రబాబు భావోద్వేగంగా స్పందించారు.

**పెట్టుబడులతో రండి**

"గతంతో పోల్చుకుంటే ఇప్పుడు సాంకేతికంగా చాలా అంశాలు అందుబాటులోకి వచ్చాయి. అమరావతిలో క్వాంటం వ్యాలీని అభివృద్ధి చేస్తున్నాం. గ్రీన్ హైడ్రోజన్ వ్యాలీ ప్రకటించాం. సుదీర్ఘ తీర ప్రాంతం ఉంది. ఏపీలో 20 పోర్టులు వస్తాయి.. 15-20 ఎయిర్ పోర్టులకు అవకాశం ఉంది. ఆరోగ్య రంగంలో గేట్స్ ఫౌండేషన్, టాటా సంస్థలతో కలిసి పని చేస్తున్నాం. చాలా మంది తెలుగు వాళ్లు విదేశాల్లోని ప్రముఖ సంస్థల్లో కీలక స్థానాల్లో ఉన్నారు. ఇలాంటి వారు తమ అనుభవాన్ని ఏపీకి అందించవచ్చు. పీ4 కార్యక్రమం ద్వారా పేదరికాన్ని తగ్గించేందుకు నో పావర్టీ మిషన్ ప్రారంభించాను. మీ మీ గ్రామాల్లోని పేదలను దత్తత తీసుకోండి. విదేశాల్లో స్థిరపడిన తెలుగు వాళ్లు.. పీ4లో భాగస్వాములుగా ఉంటే.. నాకు అంతకు మించిన ఆనందం వేరొకటి ఉండదు.

**ఏపీలో వెంకన్న ఉండడం మన అదృష్టం**

"తిరుపతి బాలాజీ మన రాష్ట్రంలో ఉండడం అదృష్టం. ఎన్ని కష్టాలున్నా.. వేంకటేశ్వరస్వామిని తలుచుకుని సంకల్పం తీసుకుంటే సమస్య పరిష్కారమై పని అయిపోతుంది. ఎన్నార్టీలకు తిరుమల వెంకన్న దర్శనం కోసం ప్రత్యేకంగా ఏర్పాట్లు చేస్తాం. ప్రతి దేశ రాజధానిలో వెంకటేశ్వరస్వామి దేవాలయం ఉండాలి. సింగపూర్ నుంచి ఏపీలోని విజయవాడ, విశాఖ, తిరుపతికి నేరుగా విమానాలు వచ్చేలా చేస్తాం. ఈ మేరకు కేంద్ర ప్రభుత్వంతో మాట్లాడతాం. సింగపూర్ లో బెంగాలీ, హిందీ, తమిళ్ రెండో భాషగా ఉన్నాయి. తెలుగు కూడా రెండో భాషగా పెట్టాలని కోరుతున్నాను. ఇక్కడే ఉన్న భారత హైకమిషనర్ ఈ మేరకు చొరవ తీసుకోవాలని కోరుతున్నాను" అని చంద్రబాబు చెప్పారు.

**సరైన నాయకుడు ప్రధాని మోదీనే**

"ప్రస్తుతం భారత దేశానికి ప్రజలే ఆస్తి. గతంతో పోల్చుకుంటే ప్రపంచ వ్యాప్తంగా భారత దేశానికి గౌరవం పెరిగింది. ఈ సమయంలో దేశానికి సరైన నాయకుడుగా ప్రధాని నరేంద్ర మోదీ నాయకత్వం వహిస్తున్నారు. దేశంలో చాలా మంది ప్రధానులు... చాలా మంది సీనియర్ లీడర్లను చూశాను. రైట్ టైమ్, రైట్ ప్లేస్, రైట్ లీడర్ నరేంద్ర మోదీ. మోదీ మనకు పెద్ద వరం. అమెరికాకు చెందిన ఓ సంస్థ చేసిన సర్వేలో మోదీ ప్రపంచంలోనే పాపులర్ లీడరుగా నెంబర్-1 స్థానంలో నిలిచారు. ప్రధానికి 75 శాతం అప్రూవల్ రేటింగ్ ఉంది. దేశానికి గుర్తింపు, సుస్థిరత మోదీ వల్లే వచ్చింది. ఇలాంటి సమయంలో ఆకాశమే హద్దుగా దూసుకెళ్లాలి. నరేంద్ర మోదీ వికసిత్ భారత్ నినాదంతో వెళుతన్నారు. నేను స్వర్ణాంధ్ర సంకల్పంతో ముందుకెళుతున్నాను" అని అన్నారు.

# ఎన్ఆర్ఐలే రాష్ట్రానికి బ్రాండ్ అంబాసిడర్లు

సింగపూర్‌లో ఏపీఎన్ఆర్టీ ఆధ్వర్యంలో జరిగిన తెలుగు డయాస్పోరా సమావేశంలో ఆయన ముఖ్య అతిథిగా పాల్గొన్నారు. చంద్రబాబుపై ప్రపంచవ్యాప్తంగా ఉన్న విశ్వసనీయతే ఆంధ్రప్రదేశ్‌కు అతిపెద్ద పెట్టుబడి అని లోకేశ్ ఈ సందర్భంగా ఉద్ఘాటించారు.

భారతదేశ ఆర్థిక వ్యవస్థలో విదేశీ ప్రత్యక్ష పెట్టుబడులు (ఎఫ్‌డీఐలు) కీలక పాత్ర పోషిస్తున్నాయని, వాటిలో సింగపూర్ నుండే అధిక శాతం వస్తున్నాయని మంత్రి లోకేష్ తెలిపారు. 2024-25 ఆర్థిక సంవత్సరంలో భారతదేశానికి మొత్తం 81.04 బిలియన్ డాలర్ల ఎఫ్‌డీఐలు వస్తే, అందులో సింగపూర్ నుండి దాదాపు 14.94 బిలియన్ డాలర్ల పెట్టుబడులు వచ్చాయని, ఇది



మొత్తం ఎఫ్‌డీఐలలో 19 శాతం అని ఆయన వెల్లడించారు. ఈ పెట్టుబడుల్లో అధికశాతం ఆంధ్రప్రదేశ్‌కు వస్తే, రాష్ట్రం మరో సింగపూర్ అవుతుందని ఆశాభావం వ్యక్తం చేశారు. ప్రవాస భారతీయులను 'మోస్ట్ రిలయబుల్ ఇండియన్స్' (అత్యంత విశ్వసనీయ భారతీయులు-ఎంఆర్ఐ) అని అభివర్ణించారు. సింగపూర్‌లోని తెలుగువారి ఉత్సాహం అద్భుతమని, విమానాశ్రయంలో దిగినప్పటి నుంచి తెలుగు ప్రవాసుల సమావేశం వరకు ఎక్కడ చూసినా తెలుగువారే కనిపించారని, సింగపూర్‌లో ఉన్నానా లేక సింహాచలంలో ఉన్నానా అన్నంత సందేహం కలిగిందని లోకేశ్ చమత్కరించారు. ప్రపంచంలో ఏ దేశానికి వెళ్ళినా తెలుగువారి ఆధిపత్యం కనిపిస్తోందని, సింగపూర్‌ను శాసించేది కూడా తెలుగువారేనని ఆయన అన్నారు. లీ క్వాన్ యూ తనకు ఆదర్శవంతమైన నాయకుల్లో ఒకరని, ఆయన సింగపూర్‌ను గ్లోబల్ ఎకనామిక్ పవర్‌హౌస్‌గా మార్చారని గుర్తు చేసుకున్నారు.

# కొత్త ఆలోచనలుంటే నాకు పంపండి..

(మొదటి పేజీ తరువాయి)

తర్వాత దేశంలో ఓ ప్రత్యేకమైన శాస్త్రీయ వాతావరణం ఏర్పడిందని తెలిపారు. ప్రస్తుతం పిల్లలు సైతం స్పేస్‌సైన్స్‌పై ఆసక్తి చూపుతున్నారన్నారు. ఇన్‌స్పైర్ మనక్ అభియాన్ గురించి ప్రధాని మాట్లాడారు. ఈ పథకం విద్యార్థులను ఆవిష్కరణలు చేసేలా ప్రోత్సహించే కార్యక్రమని తెలిపారు. ప్రతి పాఠశాల నుంచి ఐదుగురిని ఎంపిక చేయనున్నట్లు తెలిపారు. ప్రతి విద్యార్థి ఓ కొత్త ఆలోచనతో వస్తారని.. ఇప్పటి వరకు ఇందులో లక్షలాది మంది చేరారన్నారు. చంద్రయాన్-3 విజయం తర్వాత ఈ సంఖ్య రెట్టింపయ్యిందని చెప్పారు. భారత్‌లో ఐదేళ్ల క్రితం దేశంలో 50 కంటే తక్కువ స్పేస్ స్టార్టప్స్ మాత్రమే ఉండేవని.. ప్రస్తుతం స్పేస్ రంగంలో 200 కంటే ఎక్కువ స్టార్టప్స్ ఉన్నాయని వివరించారు. ఆగస్టు 23న జాతీయ అంతరిక్ష దినోత్సవాన్ని జరుపుకుంటామ న్నారు. దీన్ని ఎలా జరుపుకుంటారు? కొత్త ఆలోచన లను నమో యాప్ ద్వారా తనకు తెలియజేయాలని కోరారు. భారత విద్యార్థులు అంతర్జాతీయ స్థాయిలో సత్తాచాటుతున్నారన్నారు. ఇటీవలి ఇంటర్నేషనల్ కెమిస్ట్రీ ఒలింపియాడ్‌లో దేవేష్ పంకజ్, సందీప్ కూచి, దేవదత్ ప్రియదర్శి, ఉజ్వల్ కేసరీలు మెడల్స్ సాధించి దేశానికి గౌరవం తీసుకువచ్చారన్నారు. అంతర్జాతీయ గణిత ఒలింపియాడ్‌లో భారత విద్యార్థులు మూడు బంగారు, రెండు వెండి, ఒక కాంస్య పతకాన్ని గెలిచారన్నారు. ముంబయిలో వచ్చే నెల జరుగబోయే ఆస్ట్రానమి, ఆస్ట్రోఫిజిక్స్ ఒలింపియాడ్ జరుగునుందని చెప్పారు. ఇది అతిపెద్ద ఒలింపియాడ్ అవుతుందన్నారు. భారత్ ఇప్పుడు ఒలింపిక్స్, ఒలింపియాడ్‌లో ముందుకెళ్తోందన్నారు. యునెస్కో 12 మరాఠా కోటలను ప్రపంచవారసత్వ స్థలాలుగా గుర్తించిందని.. ఇందులో 11 మహారాష్ట్రలో, ఒకటి తమిళ నాడులో ఉన్నాయన్నారు. సల్హేర్ కోటలో మొఘలులు ఓడిపోయారని.. ఛత్రపతి శివాజీ మహారాజ్ శివనేరిలో జన్మించారన్నారు. ఖండేరిలో సముద్రం మధ్యలో ఒక కోట ఉందని.. శత్రువు ఆయనను ఆపాలని కోరుకున్నా.. శివాజీ మహారాజ్ అసాధ్యాన్ని సాధ్యం చేశాడని తెలిపారు. ప్రతాప్‌గఢ్ కోటలో అఫ్జల్ ఖాన్ ఓడిపోగా.. విజయదుర్గ్‌లో రహస్య సొరంగాలున్నాయని.. ఛత్రపతి శివాజీ మహారాజ్ దూరదృష్టికి ఈ కోట సాక్ష్యంగా నిలుస్తుందన్నారు. తాను రాయ్‌గఢ్ సందర్శించిన సమయంలో ఛత్రపతి శివాజీ మహారాజ్ విగ్రహం ముందు నమస్కరించే అవకాశం తనకు లభించిందని తెలిపారు.

# సమాజాభివృద్ధి ప్రతి పౌరుని సామాజిక బాధ్యత

(మొదటి పేజీ తరువాయి)

పేదలకు కనీస చార్జీలతో వైద్య సేవ లందించడం అభినందనీయమ న్నారు. సికింద్రాబాద్, కంటోన్మెంట్, సిక్ విల్లెజ్ లో హర్యాణా నాగరిక్ సంఘ్ (హెచ్ ఎన్.ఎస్) ఆధ్వర్యం లో నూతనంగా ఏర్పాటు చేసిన 'హెచ్.ఎన్.ఎస్ చికిత్సాలయ్'ను గ వర్నర్ జిష్ణుదేవ్ వర్మ ఆదివారం ప్రారంభించారు. ఈ సందర్భంగా హెచ్.ఎన్.ఎస్ చికిత్సాలయ్ చైర్మన్ అంజనీకుమార్ అగర్వాల్ అధ్యక్షతన జరిగిన సభలో గవర్నర్ జిష్ణుదేవ్ వర్మ, పార్లమెంట్ సభ్యు లు ఈటల రాజేందర్, హెచ్.ఎన్.ఎ స్ అధ్యక్షులు పదమ్ జైన్, సలహా దారులు రామ్ గోయల్, హెచ్. ఎన్ ఎస్ చికిత్సాలయ్ అధ్యక్షులు పు రుషోత్తం అగర్వాల్, సికింద్రాబాద్ కంటోన్ బోర్డ్ సభ్యురాలు బి.నర్మద మల్లిఖార్జున్ తదితరులు ప్రసంగించారు. సభలో గవర్నర్ జిష్ణుదేవ్ వర్మ ప్ర సంగిస్తూ సమాజం లేకుండా మ ను షుల మనుగడ అసాధ్యమని, స మాజం శక్తివంతంగా ఉంటేనే ప్ర జలు శక్తివంతంగా ఉంటారన్నారు. దేశ ప్రగతికి వైద్య సేవలు పునాది లాంటివని, కులం, మతం, ప్రాంతం, భాష అనే బేధాలు లేకుండా వైద్య సేవలు ప్రజలందరికీ అందాలన్నా రు. రాజ్యాంగం ప్రకారం ప్రజలందరి కీ హక్కులు, విధులు ఉంటాయని, కానీ సమాజంలోని కొంత మంది తాము నిర్వర్తించే విధులను విస్మ రి స్తూ హక్కులను మాత్రమే అడుగు తున్నారన్నారు. ప్రజలు సమాజంలో తమ విధులు, బాధ్యతలను నిర్వర్తించకుండా హ క్కులను అనుభవించలేరని గవర్న ర్ స్పష్టం చేశారు. సమాజంలో అ త్యవసరమైన వైద్య సేవలను అం దించడంలో ప్రభుత్వ యంత్రాంగం తో పాటు హెచ్.ఎన్.ఎస్ చికిత్సాల య్ లాంటి స్వచ్ఛంధ సేవా సం స్థలు భాగస్వామ్యం కావడం అభి నందనీయమన్నారు. సామాజిక సేవా కార్యక్రమాలకు తమ వంతు సహకారాన్ని అందిస్తామని, అందు కోసం రాజ్ భవన్ ద్వారాలు ఎల్ల ప్పుడూ తెరిచే ఉంటాయని గవ ర్నర్ చెప్పారు. హెచ్.ఎన్.ఎస్ చికిత్సాలయ్ చై ర్మన్ అంజనీకుమార్ అగర్వాల్ మా ట్లాడుతూ చికిత్సాలయ్ హెచ్.ఎ న్.ఎస్ సొసైటీ సభ్యులతో పాటు సమాజంలోని అన్ని వర్గాల వారికి కనీస చార్జీలతో వైద్య సేవలు, వైద్య పరీక్షలను అందించచనున్నట్లు ప్రక టించారు. త్వరలోనే ఎం.ఆర్.ఐ తదితర ఆధునాతన వైద్య పరీక్ష లను కూడా ప్రజలకు అందుబా టులోకి తీసుకువస్తామని వెల్లడిం చారు. ప్రభుత్వం జారీచేసిన తెల్ల రేషన్ కార్డుదారులకు తమ చికిత్సా లయ్ ఉచితంగా వైద్య సేవలను అందించేందుకు చర్యలు చేపడతా మన్నారు. హెచ్.ఎన్.ఎస్ చికిత్సా లయ్ అధ్య క్షులు పురుషోత్తం అగర్వాల్ మా ట్లాడుతూ భవిష్యత్లో చికి త్సాల య్ లో మరిన్ని వైద్య సేవలు అం దించేందుకు ప్రణాళికలు రూ పొం దిస్తున్నామన్నారు. హెచ్.ఎన్. ఎస్ ఆసుపత్రిలో నిర్వహించే వైద్య పరీ క్షలను కార్పొరేట్ ఆసుపత్రులు కూ డా గుర్తించి ధృవీకరించే విధంగా, వి విధ రకాల ఉద్యోగులకు ఉండే బీ మా కార్డుదారులకు కూడా అవసర మైన వైద్య సేవలు అందించేందుకు ఒప్పందాలను కుదుర్చుకోనున్నట్లు ఆయన చెప్పారు. హెచ్.ఎన్.ఎస్ చికిత్సాలయ్ ప్రధాన కార్యదర్శి దీ పక్ బింద్రాజ్ ఉపాధ్యక్షులు సుశీల్ అగర్వాల్, సంయుక్త కార్యదర్శి సం దీప్ మిట్టల్, కోశాధికారి నారాయ ణ్ చౌదరి, హర్యాణా సేవా సంఘం అధ్యక్షులు రాజేందర్ అగర్వాల్ తదితరులు పాల్గొన్నారు.

# కాంగోలో చర్చి ప్రాంగణంలో దాడి..

(మొదటి పేజీ తరువాయి)

చెందిన వారిగా గుర్తించారు."తిరుగుబాటుదారులు జరిపిన కాల్పుల్లో చర్చి లోపల, బయట కలిపి 21 మంది మరణించారు. మూడు దహనమైన మృతదేహాలను గుర్తించాము. పలు ఇళ్లు కూడా దహనమయ్యాయి. మిగిత మృతదేహాల కోసం గాలింపు కొనసాగుతుంది" అని డియుడోన్నే దురాంతబో అనే కొమండ సివిల్ సొసైటీ కోఆర్డినేటర్ తెలిపారు. అయితే కాంగో ఆర్మీ మాత్రం మృతుల సంఖ్యను తక్కువగా వెల్లడించింది. చర్చి దగ్గర జరిగిన కాల్పుల్లో 10 మంది మృతి చెందారని లెఫ్టినెంట్ జూల్స్ ఙ్గోంగో వెల్లడించారు.

# కలాం ఆలోచనలు యువతకు స్ఫూర్తిదాయకం..

**● మిస్సైల్ మ్యాన్‌కు మోదీ నివాళి..!**

**జూలై 27 ఆంధ్ర ప్రగతి:** :భారత మాజీ రాష్ట్రపతి డాక్టర్ ఏపీజే అబ్దుల్ కలా వర్ధంతి సందర్భంగా ప్రధాని నరేంద్ర మోదీ ఆయనకు నివాళులర్పించారు. కలాం గొప్ప శాస్త్రవేత్త, మార్గదర్శి, నిజమైన దేశభక్తుడని ప్రధాని పేర్కొన్నారు. ఆయన ఆలోచనలు ఇప్పటికీ దేశంలోని యువతకు స్ఫూర్తిదాయకంగా నిలుస్తా యన్నారు. బలమైన, అభివృద్ధి చెందిన భారత్‌ను నిర్మించడానికి దోహదపడేలా వారిని ప్రోత్సహిస్తాయన్నారు. ఈ మేరకు సోషల్ మీడియా 'ఎక్స్' వేదికగా పోస్టు పెట్టారు. ఆయనను స్ఫూర్తిదాయకమైన దార్శనికుడని, జాతి పట్ల ఆయన అంకితభావం ఆదర్శప్రాయమైందన్నారు. డాక్టర్ ఏపీజే అబ్దుల్ కలాం 2002 నుంచి 2007 వరకు భారతదేశ 11వ రాష్ట్రపతిగా పనిచేశారు. రాజకీయ పార్టీలు, సాధారణ ప్రజల నుంచి అపారమైన గౌరవం పొందిన దేశాధ్యక్షుల్లో ఆయన ఒకరు. ఆయన సాధారణ జీవితాన్ని గడిపారు. శాస్త్రవేత్తగా ఆయన భారతదేశ రక్షణ పరిశోధన, మిస్సైల్ కార్యక్రమాలను కొత్త శిఖరాలను తీసుకెళ్లారు. డాక్టర్ కలాం ఆలోచనలను యువతకు మార్గదర్శకంగా నిలుస్తాయని ప్రధాని మోదీ పేర్కొన్నారు. కలాం ఆలోచనలు, జీవిత తత్వశాస్త్రం దేశంలోని యువత మెరుగైన పౌరులుగా మార్చేందుకు, జాతి నిర్మాణంలో పాల్గొనేందుకు నిరంతరం ప్రేరణగా నిలుస్తాయన్నారు. 2020 నాటికి భారతదేశం అభివృద్ధి చెందిన దేశంగా మారాలనేది కలాం కల అని, ఆ దిశగా ముందుకు సాగడం మన కర్తవ్యమని కూడా మోదీ అన్నారు. డాక్టర్ కలాం వర్ధంతి సందర్భంగా యావత్ దేశం ఆయనకు నివాళులర్పిస్తున్నది. 2015 జులై 27న షిల్లాంగ్‌లో ఉపన్యాసం చేస్తూ ఆయన ప్రాణాలు కోల్పోయిన విషయం తెలిసిందే.

# ప్రభుత్వం నడపడానికి దమ్ముండాలి

(మొదటి పేజీ తరువాయి)

ధీమా వ్యక్తం చేశారు. కేసీఆర్ పాలనలో కరోనా వంటి సంక్షోభం వచ్చినా అభివృద్ధి, సంక్షేమ పథకాలు ఎప్పుడూ ఆగలేదని గుర్తుచేశారు. ఇప్పటి కాంగ్రెస్ పాలనలో రైతులు యూరియా కోసం క్యూలైన్లలో నిలబడాల్సి వస్తోందని విమర్శించారు. ఒక్కో ఆధార్ కార్డు మీద ఒక్క యూరియా బస్తా మాత్రమే ఇస్తున్నారని, ఓ మహిళపై రెండు బస్తాలు ఎక్కువ తీసుకుందన్న కారణంతో నాన్‌బెయిలబుల్ కేసు పెట్టారన్నారు. నల్లబెల్లి గ్రామానికి చెందిన ఆ మహిళ తన, భర్త, కొడుకు ఆధార్ కార్డులు చూపించి మూడు బస్తాలు తీసుకుందన్నందుకు అరెస్టు కావడం సరికాదని ఆగ్రహం వ్యక్తం చేశారు. కామారెడ్డి బీసీ డిక్లరేషన్ పేరుతో బీసీలను కాంగ్రెస్ నాయకులు మోసం చేశారని కేటీఆర్ ఆరోపించారు. ఏడాదికి రూ.20,000 కోట్ల బడ్జెట్ బీసీల సంక్షేమానికి కేటాయిస్తామన్న హామీ ఏమైందని ప్రశ్నించారు. అలాగే 42 శాతం రిజర్వేషన్ల వాగ్దానం కూడా ఓ మోసమేనని విమర్శించారు. రాష్ట్ర ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డికి పాలన చేయడం చేతకావడం లేదని కేటీఆర్ విమర్శించారు. రేవంత్ రెడ్డి అన్ని వర్గాల ప్రజలను మోసం చేశారని మండిపడ్డారు. తెలంగాణ ఉన్నంతకాలం బీఆర్ఎస్ ఉంటుందని స్పష్టం చేశారు. బీఆర్ఎస్ ఎవరితోనూ కలిసే ప్రసక్తే లేదని స్పష్టం చేశారు. లంకె బిందెలు, గల్లా పెట్టెలు కాదు.. ప్రభుత్వాన్ని నడపడానికి దమ్ము ఉండాలని అన్నారు. చేతకాని వాళ్లు నడిపితే పరిపాలన ఇలాగే ఉంటుందని ఎద్దేవా చేశారు. ప్రజల ఆకాంక్షల మేరకు పాలన సాగించాలంటే కేసీఆర్ మళ్లీ ముఖ్యమంత్రి కావాల్సిన అవసరం ఉందని ధీమా వ్యక్తం చేశారు.

# సీఎం రేవంత్ రెడ్డిని కలిసిన జర్నలిస్ట్ రానా అయ్యూబ్..

(మొదటి పేజీ తరువాయి)

కాలమిస్టుగా పనిచేస్తున్న రాణా అయూబ్ తన మునుపటి పుస్తకం "గుజరాత్ ఫైల్స్: అనాటమీ ఆఫ్ ఎ కవర్-అప్"తో దేశవ్యాప్తంగా సంచలనం సృష్టించారు. ఆమె ప్రస్తుతం రాస్తున్న కొత్త పుస్తకంలో దేశ రాష్ట్రాల పాలన, ప్రజల సమస్యలు, రాజకీయ నాయకుల దృక్పథాలను లోతుగా పరిశీలించాలనే ఉద్దేశ్యంతో ఈ భేటీ జరిపినట్లు తులుస్తోంది.

# ఎర్ర బ్యాడ్జీల నిరసన

## కుప్పం లోఆర్టీసీ నేషనల్ మజ్దూర్ యూనిటీ అసోసియేషన్- డిపో



**రిపబ్లిక్ న్యూస్ కుప్పం జూలై 27:** ఎన్ ఎం యు ఏరాష్ట్ర కమిటీ పిలుపు మేరకు, విజయవాడ, గవర్నర్ పేట్-1%ద%పాత బస్టాండ్ స్థలాలను లులు షాపింగ్ మాల్, ప్రైవేటు వ్యక్తులకు ప్రభుత్వం అప్పగించడాన్ని వ్యతిరేకిస్తూ, కుప్పం డిపో ఎన్ ఎన్ యు ఏఆద్వర్యంలో ఎర్ర బ్యాడ్జీలు ధరించి, డిపో గేట్ వద్ద నిరసన కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ కార్యక్రమంలో కడప జోనల్ ఆర్గనైజింగ్ కార్యదర్శి జి.రహంతుల్లా, జిల్లా వర్కింగ్ ప్రెసిడెంట్ , డిపో అధ్యక్షులు యస్.మునస్వామి,%ు% వెంకటయ్య ఎడిసి,డిపో కార్యదర్శి ఈ.జయపాల్, డిపో సంయుక్త కార్యదర్శి జి.మునెప్ప, గ్యారేజ్ అధ్యక్షులు కె.దిలీప్ కుమార్, డిపో వర్కింగ్ ప్రెసిడెంట్ వి.జయశంకర్, గ్యారేజ్ కార్యదర్శి యు.మొగిలీశ్వర్,అరుణ్ ఈడిగ జైపాల్ గౌడ్, డిపో కార్యదర్శి పాల్గొనడం జరిగినది

# పాలకొలను సర్పంచ్ కు అరుదైన గౌరవం

## ఢిల్లీలో జరిగే స్వాతంత్ర్య వేడుకలకు ఆహ్వానం

**ఓర్వకల్లు ప్రతినిధి, జులై 27, (రిపబ్లిక్ న్యూస్)**



ఓర్వకల్లు మండలంలోని పాలకోలను గ్రామ సర్పంచ్ చదువుల సుజాతమ్మకు అరుదైన గౌరవం లభించింది దేశ రాజధాని ఢిల్లీలో జరిగే ఆగస్టు 15 నా నిర్వహిస్తున్న ఎర్రకోటలో జరిగే స్వాతంత్ర్య వేడుకలకు ఆహ్వానం అందింది, ఈ మేరకు రాష్ట్ర పంచాయతీ రాజ్ శాఖ జూలై 26న అధికారికంగా వెల్లడించినట్టు పాలకోలను పంచాయతీ కార్యదర్శి రవికుమార్ తెలిపారు ఢిల్లీలో జరిగే స్వాతంత్ర్యం వేడుకలకు రాష్ట్రంలో పదిమందిని ఎంపిక చేయగా వారిలో కర్నూలు జిల్లా నుండి సర్పంచ్ చదువుల సుజాతమ్మ ఎంపికయ్యారు, సర్పంచ్ సుజాతమ్మ మాట్లాడుతూ గ్రామంలో అభివృద్ధి మౌలిక సదుపాయాలు ప్రజా సౌకర్యాలు పారిశు ధ్యం తదితర భాగాల్లో కృషి చేయడంతోనే ఈ అవకాశం దక్కిందన్నారు ఇంత గొప్ప అవకాశం లభించడంలో మండల గ్రామ అధికారులు పంచాయతీ సిబ్బంది, గ్రామ ప్రజలు సహకారం కారణం అన్నారు, స్వాతంత్ర్య వేడుకల్లో పాల్గొనే అవకాశం తగ్గినందుకు ప్రభుత్వానికి పాణ్యం ఎమ్మెల్యే గౌరు చరితారెడ్డికి కృతజ్ఞతలు తెలిపారు

# తండ్రి అంత్యక్రియలకు ఆర్థిక సహాయం కోసం కూతుళ్ళు ఎదురుచూపు

**రాయికల్. జూలై 27.( రిపబ్లిక్ న్యూస్)**



రాయికల్ పట్టణంలో విషాద సంఘటన చోటుచేసుకుంది. రాయికల్ పట్టణంలో రోడ్డు ప్రక్కనే గుడిసె వేసుకొని సిసకమ్మరి పని చేస్తూ గుండెపోటుతో మృతి చెందిన నరాల జాంగిర్.. ఆర్థిక పరిస్థితి బాగోలేని కారణంగా రోడ్డు ప్రక్కనే గుడిసె నిర్మించుకొని దానిలో ఇనుప వస్తువులను తయారు చేసే జాంగిర్ గుండెపోటుతో మరణించడం వలన కుటుంబం రోడ్డున పడింది. జాంగిర్ కు అనారోగ్యంతో ఉన్న భార్య ఇద్దరు కూతుర్లు ఒక కుమారుడు ఉండగా గత సంవత్సరం ఎదిగిన కొడుకు ప్రమాదవశాత్తు మరణించాడు.. ఆర్థికంగా మానసికంగా ఎంతో ఆవేదనతో ఉన్న కుటుంబానికి పెద్దదిక్కు కూడా చనిపోవడంతో తనకు పెళ్లికి ఎదిగిన ఇద్దరు కూతుర్లు రోడ్డున పడ్డారు.. ఒకపక్క భార్య అనారోగ్యం కూతుర్లు పెండ్లికి ఎదగడం ఆర్థికంగా చేతిలో డబ్బులు లేకపోవడం కనీసం కుటుంబ అవసరాలకు డబ్బులు లేక సరైన పని లేక సతమతమవుతూ మానసికంగా వేదనకు గురైన జాంగిర్ మృతి చెందడంతో పెళ్ళికి పెరిగిన తన పిల్లలు రోడ్డున పడడమే కాక కనీసం అంత్యక్రియలు చేయడానికి కూడా డబ్బులు లేక ఎవరిని అడగాలో తెలియక తండ్రి ముందు రోధిస్తూ వచ్చిన వారిని అందరిని సహాయం చేయమని రోధిస్తున్న కూతుర్లను చూసి స్థానికంగా ఉన్న ప్రజలు ప్రభుత్వం తరపున ఆదుకోవాలని కోరుతున్నారు..

# స్నేహితుని కుటుంబానికి చేయూత




**రాయికల్. జూలై 27.( రిపబ్లిక్ న్యూస్)** జగిత్యాల జిల్లా రాయికల్ మండలం కిష్టంపేట గ్రామానికి చెందిన పెగ్గర్ల శ్రీధర్ గత కొద్ది కాలం క్రితం గుండెపోటుతో మరణించడం జరిగింది. వారి కుమార్తెలు అంజన. శ్రీనిత. గత వారం(1999-2000 బ్యాచ్) ఆత్మీయ సమ్మేళనంలో పాల్గొని. శ్రీధర్ ఆత్మకు శాంతి చేకూరాలని మౌనం పాటించి. వారి పిల్లలకు ఏదైనా చేయూతనివ్వాలని నిర్ణయించుకొని. మిత్రులందరు ఏకమై. 20.000/- రూపాయలు నగదును వారి పిల్లలకు అందించడం జరిగింది. ఈ కార్యక్రమంలో 1999-2000 బ్యాచ్ అల్లిపూర్. కిష్టంపేట. సింగర్ రావ్ పేట్. కురుమ పల్లె. మోర పెల్లీ. ఆలూరు. రాజనగరం. వీరాపూర్. అయోధ్య. ఉప్పు మడుగు. కన్నాపూర్. శ్రీరామ్నగర్ లోని తోటి స్నేహితులందరూ పాల్గొన్నారు.

# డాక్టర్ ఏపీజే అబ్దుల్ కలాం వర్ధంతి సందర్భంగా విగ్రహానికి ఘనంగా నివాళుల ర్పించిన ఎమ్మెల్యే శ్రీరాం రాజగోపాల్ (తాతయ్య)

**ఎన్టీఆర్ జిల్లా జగ్గయ్యపేట ప్రతినిధి, జులై 27 (రిపబ్లిక్ న్యూస్)**



డాక్టర్ ఏపీజే అబ్దుల్ కలాం వర్ధంతి సందర్భంగా జగ్గయ్యపేట పట్టణంలోని ఎన్టీఆర్ సర్కిల్ వద్ద ఉన్న కలాం విగ్రహానికి శ్రద్ధాంజలి ఘటిస్తూ శాసనసభ్యులు శ్రీరాం రాజగోపాల్ (తాతయ్య) స్థానిక నాయకులు, ప్రజాప్రతినిధులతో కలిసి పూలమాలలు వేసి గౌరవవందనం చేశారు. ఈ సందర్భంగా కలాం జీవిత మార్గాన్ని స్మరించుకోవడం, యువతకు ఆయన సందేశా లను చేరవేయడం ఎంతో అవసరమని ఎమ్మెల్యే పేర్కొన్నారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే శ్రీరాం రాజగోపాల్ (తాతయ్య) మాట్లాడుతూ డాక్టర్ కలాం సామాన్య కుటుంబంలో జన్మించి, అశేషమై న కృషి, పట్టుదల, విద్యార్జన ద్వారా దేశపు శాస్త్ర, సాంకేతిక రంగాలను కొత్త శిఖరాలకు తీసుకెళ్లారు. ఆయన పర్యావర ణం, విద్య, యువత అభివృద్ధి పట్ల చూపిన చిత్తశుద్ధి అసాధార ణం. ప్రధానంగా యువతలో కలలు కనడం, వాటిని నిజం చేసుకోవడం అనే నమ్మకాన్ని నూరిపోశారు. ప్రతి విద్యార్థి డాక్టర్ కలాం జీవితాన్ని అధ్య యనం చేయాలి. కలలు కనే సాహసం కలిగి ఉండాలి. వాటిని నిజం చేయడానికి కృషి చేయాలి. అని అన్నారు. భారత దేశాన్ని శాస్త్ర సాంకేతిక రంగంలో ప్రథమ స్థానంలో నిలబెట్టాలన్న కలాం గారి కలను సాకారం చేయడమే మన బాధ్యత. ఆయన చూపిన మార్గం ద్వారా నడుస్తేనే ఆయనకు నిజమైన నివాళి అర్పించినవారమవుతాం అని ఎమ్మెల్యే స్పష్టం చేశారు. ఈ సందర్భంగా 'మిస్‌లైల్' ప్రాజెక్ట్, 'ఇండియన్ స్పేస్ ప్రోగ్రాం'లపై కలాం భాగస్వామ్యాన్ని, భారత రాష్ట్రపతిగా ఆయన నిర్వహిం చిన నిస్వార్థమైన సేవలను కూడా గుర్తు చేశారు. అంతే కాకుండా, 'విజన్ 2020', 'ఇగ్నైటెడ్ మైండ్స్' వంటి గ్రంథాల ద్వారా కలాం యువత కు అందించిన బోధనలను ప్రతి యువతను ఆదర్శంగా తీసుకో వాలన్నారు. కలాం జీవిత చరిత్ర అంటే కేవలం ఒక శాస్త్రవేత్త గాథ మాత్రమే కాదు అది లక్షలాది భారతీయులకు ప్రేరణనిచ్చే ఉద్యమం అని ఎమ్మెల్యే తెలిపారు. ఈ కార్యక్రమంలో పట్టం తెలుగుదేశం పార్టీ ఉపాధ్యక్షులు షేక్ ఖాసిం, వార్డు కౌన్సిలర్లు సంగెపు బుజ్జిబాబు, ఇర్రి నరసింహారావు, పేరం సైదేశ్వర రావు నాయకులు నూకల బాలకృష్ణ, వెల్ది శ్రీనివాసరావు, నోముల రఘు, నలజాల రామకృష్ణ, పూసల పుల్లారావు, మెట్టెల రమణ, పితాని హరినాథ్, నున్న సాయి, సత్య తదితరులు పాల్గొన్నారు.

# జిల్లా యోగ సంఘం ఎన్నికలు ఏకగ్రీవం





**కర్నూల్లో ప్రతినిధి జూలై 27 (రిపబ్లిక్ న్యూస్)**

జిల్లా యోగ సంఘం ఎన్నికలు ఆదివారం కర్నూలు నగరంలోని కృష్ణ నగర్ లో ఉన్న జిల్లా యోగ సంఘం కార్యాలయంలో నిర్వహించారు. ఈ ఎన్నికలలో జిల్లా సంఘం చైర్మన్ గా దండు లక్ష్మీకాంత రెడ్డి,అధ్యక్షుడిగా అవినాష్ శెట్టి, కార్యనిర్వాహక అధ్యక్షురాలుగా డాక్టర్ ఎస్. ముంతాజ్ బేగం,ప్రధాన కార్యదర్శిగా కురువ మునిస్వామి,కోశాధికారిగా కుమ్మరి విజయకుమార్, ఉపాధ్యక్షులుగా ఎం.వి సాయికృష్ణ,బి.శ్రీనివాసులు, ఎం.శశిధర్,ఏ.బ్రహ్మానంద రెడ్డి,సంయుక్త కార్యదర్శిలు గా లోకేష్,విజయ భాస్కర్ రెడ్డి,దండు విద్యాసాగర్, కేశవ,కార్యవర్గ సభ్యులుగా నాగ గణేష్,శ్రీనివాసులు,టి లక్ష్మీకాంత్,కే.విశ్వ తేజ, రోజా మణి,రవి లు ఏకగ్రీవంగా ఎన్నికైనట్లు రిటర్నింగ్ అధికారి అడ్వకేట్ శ్రీనివాసులు ప్రకటించారు. ఒలంపిక్ సంఘం నుంచి జిల్లా ఒలంపిక్ సంఘం కార్యదర్శి జి.శ్రీనివాసులు అబ్జర్వర్ గా వ్యవహరించగా జిల్లా క్రీడా ప్రాధికార సంస్థ నుంచి ఎన్నికలకు పరిశీలకులుగా అథ్లెటిక్స్ శిక్షకుడు కాశీ రావు,రాష్ట్ర యోగ సంఘం నుంచి ఎన్నికల పరిశీలకులుగా ఈశ్వర్ నాయుడులు వ్యవహరించారు. ఈ సందర్భంగా నూతన సంఘం చైర్మన్ దండు లక్ష్మీకాంత్ రెడ్డి,అధ్యక్షుడు అవినాష్ శెట్టి లు మాట్లాడుతూ జిల్లాలో కలిసికట్టుగా యోగ అభివృద్ధికి కృషి చేద్దామన్నారు. యోగ క్రీడాకారుల సంక్షేమానికి ఎన్నికైన ప్రతి సభ్యుడు కృషి చేయాలని పిలుపునిచ్చారు. నూతన కమిటీ నాలుగు సంవత్సరాల పాటు కొనసాగుతుందన్నారు. ప్రధానమంత్రి నరేంద్ర మోడీ కృషితో యోగాకు ప్రపంచవ్యాప్తంగా గుర్తింపు వచ్చిందన్నారు. విశాఖపట్నంలో జరిగిన యోగేంద్ర కార్యక్రమం గిన్నిస్ వరల్డ్ రికార్డ్స్ లో చోటు సంపాదించుకోవడం జరిగిందన్నారు. ఈ గిన్నిస్ రికార్డులో తాము కూడా ప్రతినిత్యం వహించినందుకు సంతోషంగా ఉందన్నారు. యోగ ఫెడరేషన్ ఆఫ్ ఇండియా 50 సంవత్సరాలు పూర్తి చేసుకున్న నేపథ్యంలో జిల్లా వ్యాప్తంగా గోల్డెన్ జూబ్లీ వేడుకలను ఘనంగా నిర్వహిస్తామన్నారు.



# బోడబండ లో ఉరేసుకున్న యువకుడు ఆత్మహత్య



**ఎమ్మిగనూరు ౦ ప్రతినిధి జులై 27 రిపబ్లిక్ న్యూస్**

ఎమ్మిగనూరు మండలం బోడబండ గ్రామానికి సమీపంలోని వెటర్నరీ కాలేజ్ వెనుకాల తాండ నాగమ్మ గుడి సమీపంలో అడవిలో వేప చెట్టుకు పై కనపరిచినటువంటి వ్యక్తి ఉరివేసుకొని చనిపోయినాడు ఆ అబ్బాయి చేతికి టాటూ కలదు ( dont show you pain to any one) అని టాటూ ఉంది. వ్యక్తిని ఎవరైనా గుర్తుపట్టిన యెడల ఎమ్మిగనూరు పోలీసు వారికి సమాచారం 9121101148 అందించవలసినదిగా తెలియజేయడమైనది.

# విద్యార్థుల ఆత్మీయ సమ్మేళనం



**రాయికల్. జూలై 27.( రిపబ్లిక్ న్యూస్)** జగిత్యాల జిల్లా రాయికల్ పట్టణంలో సరస్వతి శిశు మందిర్ లో 1999-2000 సంవత్సరంలో ఏడవ తరగతి చదివిన పూర్వ విద్యార్థులు గుడేటి రెడ్డి ఫంక్షన్ హాల్ లో ఆత్మీయ సమ్మేళనాన్ని చేసుకున్నారు. విద్యార్థులు తమ చిన్ననాటి అనుభవాలను స్నేహ బంధాలను ఒకరినొకరు పంచుకున్నారు. ఈ సందర్భంగా ప్రధాన ఉపాధ్యాయులు చక్రవర్తుల రామాచారి. మాట్లాడుతూ సరస్వతి శిశు మందిర్ పాఠశాలను పున: ప్రారంభించేందుకు పూర్వ విద్యార్థులందరూ తమవంతుగా కృషి చేయాలని సూచించారు. ఈ కార్యక్రమంలో ఉపాధ్యాయ బృందం. పూర్వ విద్యార్థులు పాల్గొన్నారు.

# అస్వస్థతకు గురైన గిరిజన గురుకుల పాఠశాలను సందర్శించిన ఎమ్మెల్యే గౌరు చరిత




**పాణ్యం ప్రతినిధి, జులై,27,( ప్రజా రిపబ్లిక్ న్యూస్)** స్థానిక మండలం,లోని నెరవాడ గిరిజన గురుకుల బాలుర పాఠశాలలో ఫుడ్ పాయిజన్ జరిగి 20 మందికి పైగా విద్యార్థులు అస్వస్థతకు గురైన విషయం తెలుసుకున్న పాణ్యం ఎమ్మెల్యే గౌరు చరిత రెడ్డి పాఠశాలను సందర్శించి,విద్యార్థులతో కాసేపు ముచ్చటించి,వారి ఆరోగ్య పరిస్థితి అడిగి తెలుసుకున్నారు. అనంతరం తరగతి గదులు,పాఠశాల ప్రాగణం, వంటగదిని తనిఖీ చేశారు. విద్యార్థులకు నాణ్యమైన ఆహారం అందించాలని అధికారులకు ఆదేశించారు. అనంతరం మహాత్మ జ్యోతిబా పూలే ఆంధ్రప్రదేశ్ సంక్షేమ గురుకుల బాలికల పాఠశాల మరియు కళాశాలను ఆకస్మిక తనిఖీ చేసిన పాణ్యం ఎమ్మెల్యే గౌరు చరిత రెడ్డి ఈ సందర్భంగా వంటగదిని,భోజన నాణ్యతను పరిశీలించారు. పాఠశాలలోని విద్యా పరిస్థితులు, హాస్టల్ వసతులు,విద్యార్థులకు అందుతున్న ఆహారం, నీటిసరఫరా,శుభ్రత తదితర అంశాలపై అధికారులతో ఎమ్మెల్యే చర్చించారు. కార్యక్రమంలో తహసీల్దార్, ఎంఇఓ, ప్రిన్సిపాల్, డాక్టర్లు తదితరులు పాల్గొన్నారు,అనంతరంనెరవాడ గ్రామంలో నిర్వహించిన సుపరిపాలన తొలి అడుగు కార్యక్రమంలో పాల్గొన్న పాణ్యం ఎమ్మెల్యే గౌరు చరిత రెడ్డి . ఈ సందర్భంగా ఎమ్మెల్యే ఇంటింటికీ తిరిగి కూటమి ప్రభుత్వం అమలు చేస్తున్న సంక్షేమ పథకాల గురించి ప్రజలకు కరపత్రాలు పంపిణీ వివరించారు. సంక్షేమం, అభివృద్ధే అజెండాగా కూటమి ప్రభుత్వం పాలన సాగిస్తున్నట్లు ఎమ్మెల్యే పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో గ్రామ ముఖ్య నాయకులు,కార్యకర్తలు, మండల నాయకులు, కూటమి పార్టీ నాయకులు కార్యకర్తలు, తదితరులు పాల్గొన్నారు

# ఆగస్టు 3 న కుప్పం నుండి మొదలయ్యే "రాజ్యాంగ పరిరక్షణ యాత్రలో ప్రతి ఒక్కరు పాల్గొనాలి"

## : రాష్ట్ర మాల ఉద్యోగుల సంక్షేమ సంఘం అధ్యక్షులు తుళ్ళిబిల్లి అశోక్ బాబు పిలుపు.

**చిత్తూర్ జిల్లా ప్రతినిధి 27 జులై (రిపబ్లిక్ న్యూస్ ):**






చిత్తూరు పట్టణం లోని ప్రెస్ క్లబ్ లో ఈ రోజు జరిగిన ప్రెస్ మీట్ లో 'ఆగస్టు 3 న కుప్పం నుండి ప్రారంభించబోయేటటువంటి "రాజ్యాంగ పరిరక్షణ యాత్రలో ప్రతి ఒక్కరు పాల్గొనాలని" రాష్ట్ర మాల ఉద్యోగుల సంక్షేమ సంఘం అధ్యక్షులు అశోక్ బాబు పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో ఆర్పిఐ మరియు భారత రాజ్యాంగాన్ని తెలుగులో అనువాదిచ్చినటువంటి డాక్టర్ దాసరి చెన్నకేశవ గారు, మహాసముద్రం కృష్ణయ్య గారు ఉద్యోగ సంఘ చిత్తూరు జిల్లా, పార్థసారథి చిత్తూరు జిల్లా ఆర్పిఐ ప్రెసిడెంట్, నాయకులు, వెంకటగిరి దాము దళిత రైట్ ఫెడరేషన్ జిల్లా అధ్యక్షులు, ఉదయ్ కుమార్ బి.ఎస్.పి జిల్లా ప్రధాన కార్యదర్శి, సిజి దాసు గారు హ్యూమన్ రైట్స్ రాయలసీమ జోనల్ చైర్మన్, బాలు నేషనల్ వర్కింగ్ ప్రెసిడెంట్, రమణ గారు హ్యూమన్ రైట్స్ వైస్ ప్రెసిడెంట్, కొమ్మెట ధనుంజయ్ రావు దళిత ప్రజావేదిక స్టేట్ ప్రెసిడెంట్, బుల్లెట్ బాబు, ఏసు గారు హ్యూమన్ రైట్స్ జిల్లా ప్రెసిడెంట్ చిత్తూరు, మరియు ఉద్యోగులు దళిత నాయకులు పాల్గొని ఆగస్టు 3 నుంచి జరిగేటటువంటి రాజ్యాంగ పరిరక్షణ యాత్రని జయప్రదం చేయాలని పిలుపునిచ్చారు.

# ఆర్ బి ఎస్ కోశాధికారి రాష్ట్ర మహిళా కార్యదర్శి పదవులు నందిగామకే

**ఎన్టీఆర్ జిల్లా నందిగామ ప్రతినిధి, జులై 27 (రిపబ్లిక్ న్యూస్)**





రాష్ట్రీయ బ్రాహ్మణ సంఘటన రాష్ట్ర కార్యవర్గ విస్తృతస్థాయి సమావేశం విజయవాడ సత్యనారాయణపురంలోని జెపి ఫంక్షన్ హాల్ నందు జరిగినది. ఆర్ బి ఎస్ అభివృద్ధికి సంక్షేమానికి చేయవలసిన కార్యక్రమంలో పై నిర్ణయాలు తీసుకున్నారు. నందిగామకు చెందిన ప్రకాష్ నందిరాజు కు ఆర్ బి ఎఫ్ కోశాధికారిగాను, నందిరాజు కల్పన కు రాష్ట్ర మహిళా కార్యదర్శి గా 2025-27 సంవత్సరాలకు వ్యవస్థాపక అధ్యక్షులు వేమూరి ఆనంద సూర్య జాతీయ అధ్యక్షులు జంధ్యాల బుచ్చిబాబు, రాష్ట్ర అధ్యక్షులు ఏ ఆర్ కె మూర్తి, డి ఏ సి చైర్మన్ జివి హనుమంతరావు చేతుల మీదుగా నియామక పత్రాలను అందజేశారు. ఈ కార్యక్రమంలో వర్కింగ్ ప్రెసిడెంట్ గార్లపాటి విజయకుమార్, జనరల్ సెక్రెటరీ వారణాసి దుర్గా సారథి, టి సూర్యనారాయణ, టి రవీంద్రబాబు, చీఫ్ కోఆర్డినేటర్ కాశీనాధుని సుధాకర్ తదితరులు పాల్గొన్నారు.

# ఈ నెల 28వ తేదీ సోమవారం ప్రజా సమస్యల పరిష్కార వేదిక ద్వారా వినతుల స్వీకరణ

## - జిల్లా కలెక్టర్ డా. జి.లక్ష్మీశ

**ఎన్టీఆర్ జిల్లా విజయవాడ ప్రతినిధి, జులై 27 (రిపబ్లిక్ న్యూస్)**



ఈ నెల 28వ తేదీ సోమవారం కలెక్టరేట్ లోని పింగళి వెంకయ్య సమావేశ మందిరంలో ప్రజా సమస్యల పరిష్కార వేదిక (పబ్లిక్ గ్రీవెన్స్ రెడ్రెసల్ సిస్టం) కార్యక్రమం ద్వారా ప్రజల నుండి వినతులు స్వీకరించడం జరుగు తుందని జిల్లా కలెక్టర్ డా. జి.లక్ష్మీశ ఒక ప్రకటనలో తెలిపారు. ప్రభుత్వ ఆదేశాల మేరకు ప్రజా సమస్యల పరిష్కారానికి పీజీఆర్ఎస్ ద్వారా అర్జీల స్వీకరణ చేపట్టనున్నట్టు తెలిపారు. కలెక్టరేట్, డివిజన్, మునిసిపల్, మండల కేంద్రాల్లో సంబంధిత అధికారులు ప్రజలకు అందు బాటులో ఉండి అర్జీలు స్వీక రిస్తారన్నారు. ప్రజలు ఈ అవకాశాన్ని సద్వినియోగం చేసుకోవాలని కలెక్టర్ కోరారు. అదేవిధంగా అర్జీదారులు తమ అర్జీలను Meekosam.ap.gov.in వెబ్సైట్ నందు నమోదు చేసుకోవచ్చని. నమోదైన అర్జీల స్థితి, సంబంధిత సమాచారం తెలుసుకునేందుకు 1100 కి నేరుగా కాల్ చేయవచ్చన్నారు.

# నేర ప్రవృత్తికి స్వస్తి పలకాలని రౌడీ షీటర్లకు కౌన్సిలింగ్ చేస్తున్న కర్నూలు పోలీసులు.





**కర్నూలు క్రైమ్ ప్రతినిధి (రిపబ్లిక్ న్యూస్ జూలై 27)** కర్నూలు జిల్లా ఎస్పీ విక్రాంత్ పాటిల్ ఐపియస్ ఆదేశాల మేరకు జిల్లాలో నేరనియంత్రణ , శాంతిభద్రతల పరిరక్షణలో భాగంగా పోలీసు అధికారులు అన్ని పోలీసు స్టేషన్ల పరిధిలలో రౌడీ షీటర్లకు , నేరచరిత్ర గలవారికి , చెడు నడత కలిగిన వ్యక్తులకు కౌన్సిలింగ్ నిర్వహించారు.సత్ప్రవర్తనతో జీవించాలని, నేర ప్రవృత్తికి స్వస్తి పలకాలని, చట్ట వ్యతిరేక కార్యకలాపాలకు దూరంగా ఉండాలని సూచించారు. చట్ట వ్యతిరేక కార్యకలాపాలలో పాల్గొంటే తప్పనిసరిగా చట్టప్రకారం కఠిన చర్యలు తీసుకోవడం జరుగుతుందని పోలీసు అధికారులు హెచ్చరించారు.

# దివ్యాంగులకు రూ.6వేల పెన్షన్ ఇవ్వాలి

## -ఎమ్మార్పీఎస్ జిల్లా ఉపాధ్యక్షుడు కృష్ణ

**బషీరాబాద్, జులై 27 (రిపబ్లిక్ న్యూస్)**




కాంగ్రెస్ ప్రభుత్వం దివ్యాంగులకు ఇచ్చిన హా మీ ప్రకారం నెలకు రూ.6వేలకు పెంచాలని ఎమ్మార్పీఎస్ వికారాబాద్ జిల్లా ఉపాధ్యక్షుడు కృష్ణడిమాండ్ చేశారు. ఆదివారం బషీరాబాద్ మండల కేంద్రంలో,జీవన్గి గ్రామంలో వికలాంగులతో కలిసి ఎమ్మార్పీఎస్ జిల్లా ఉపాధ్యక్షుడు కృష్ణ, ఎమ్మార్పీఎస్ నాయకులు అంజిలప్ప, రాజు, తదితరులు నిరసన తెలిపారు. ఈ సందర్భంగాకృష్ణ మాట్లాడుతూ..ప్రభుత్వం దివ్యాంగులకు 6వేల పెన్షన్‌తోపాటు వైకల్యానికి అనుగుణంగా పరికరాలు అందించాలని, ఇందిరమ్మ ఇండ్లు, రాజకీయ అవకాశాల్లో రిజర్వేషన్లు కల్పించాలని వేడుకున్నారు.ఆగస్టు 2న దివ్యాం గులకు చేయూత పెన్షన్ మహాగర్జనను విజ యవంతం చేయడానికి సన్నాహక సదస్సు నిర్వహించినట్లు తెలిపారు. మహాగర్జనకు అ ధికసంఖ్యలో హాజరు కావాలని పిలుపు నిచ్చారు. ఈ కార్యక్రమంలో ఎమ్మార్పీఎస్ నాయకులు అంజిలప్ప, మధు, రాజు, బస్వరాజ్ వికలాంగులు,తదితరులు పాల్గొన్నారు.

# పరిశ్రమంలో స్థానికులకు 75% ఉద్యోగాలు కల్పించాలి

## -సిఐటియు జిల్లా ప్రధాన కార్యదర్శి అంజిబాబు

**ఓర్వకల్లు ప్రతినిధి, జులై 27, (రిపబ్లిక్ న్యూస్)**




ఆదివారం ఓర్వకల్లు మండలంలో ప్రజా సంఘాల ఆఫీసులో సిఐటియు మండల మహాసభ జరిగింది మహాసభకు షాజహాన్ అధ్యక్షత వహించారు ఈ కార్యక్రమానికి సిఐటియు జిల్లా ప్రధాన కార్యదర్శి అంజిబాబు ఆటో యూనియన్ ప్రధాన కార్యదర్శి ప్రభాకర్ సిపిఎం మండల కార్యదర్శి నాగన్న సిఐటియు జిల్లా నాయకులు గోపాల్, శ్రీధర్ రేణుకమ్మ పాల్గొన్నారు, ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ ఓర్వకల్లు మండలంలో స్థానికులకు ఉద్యోగ అవకాశాలు కల్పించాలని ఎందుకంటే మండలంలోని అన్ని గ్రామాల్లో నిరుద్యోగం పెరిగిపోయాయి యువకులకు ఖాళీగా ఉన్న పరిస్థితి చూస్తున్నాను కావున చదువు అర్హత బట్టి ఉద్యోగాలు ఇవ్వాలని వారు చెప్పడం జరిగింది అలాగే కూటమి ప్రభుత్వం స్కీం స్కీమ్ వర్కర్లను నాలుగో తరగతి ప్రభుత్వ ఉద్యోగస్తులుగా గుర్తించి వారి సమస్యలను పరిష్కరించాలని ఆటో డ్రైవర్లకు జీవో 21 ఎత్తివేయాలని ఆగస్టు 15న మహిళలకు ఉచిత ప్రయాణం వల్ల వేలాదిమంది ఆటో కార్మికులు రోడ్డున పడతారు కాబట్టి తక్షణమే ఆటో కార్మికులకు ప్రభుత్వమే ఉపాధి అవకాశాలు కల్పించాలని ప్రభుత్వాన్ని వారు డిమాండ్ చేయడం జరిగింది భవన నిర్మాణ కార్మికులకు నిధులు విడుదల చేయాలని ఆ సంఘటిత కార్మికులకు సంక్షేమ బోర్డు ఏర్పరచాలని అలాగే స్వచ్ఛభారత్ కార్మికులకు పెండింగ్లో ఉన్న జీతాలను చెల్లించాలని సిఐటియు మండల మహాసభలో తీర్మానం చేయడం జరిగింది, అనంతరం నూతన కమిటీ ఎన్నుకోవడం జరిగింది, సిఐటియు మండల అధ్యక్షులుగాఎస్ షాజహాన్ మండల కార్యదర్శిగా వి సుధాకర్ ధనుంజయుడు సహకార దర్శులుగా నాగభూషణ్ నాయక్ వి ఎల రాజు మండల కమిటీ సభ్యులుగా సరళ ,సువర్ణ, శోభారాణి, శ్యామల, మద్దయ్య గోరంట్ల ఎల్లరాజు, దస్తగిరి నూతన కమిటీగా ఎన్నుకోవడం జరిగింది

# నియోజకవర్గంలో పలు శుభకార్యాలలో పాల్గొని శుభాకాంక్షలు తెలిపిన సౌమ్య







**ఎన్టీఆర్ జిల్లా నందిగామ ప్రతినిధి, జులై 27 (రిపబ్లిక్ న్యూస్)**

చందర్లపాడు మండలం: ముప్పాళ్ళ గ్రామం వెంకటేశ్వర కళ్యాణ మండపం నందు గ్రామ ఉపసర్పంచ్, మాజీ ఎంపీటీసీ నల్లని రవి కుమార్తె నిశ్చయ తాంబూలాల కార్యక్రమమునకు కూటమినేతలతో కలిసి హాజరైన ఏపీ ప్రభుత్వ విప్ ఎమ్మెల్యే తంగిరాల సౌమ్య. ఈ మేరకు వారి కుటుంబ సభ్యుల తో కలిసి కాబోయే నూతన వధూవరులను అక్షింతలు వేసి ఆశీర్వదించి శుభాకాంక్షలు తెలియజేశారు.

**నందిగామ**

నందిగామ పట్టణం ఆర్ఎస్ గార్డెన్స్ నందు ఆదివారం నాడు పెంట్యాల పవన్ కుమార్తె ఓణీల వేడుకకు కూటమి నేతలతో కలిసి హాజరైన ఏపీ ప్రభుత్వ విప్, ఎమ్మెల్యే తంగిరాల సౌమ్య. ఈ మేరకు వారి కుటుంబ సభ్యులతో కలిసి చిరంజీవి చందన శ్రీ ను అక్షింతలు వేసి ఆశీర్వదించారు.

**నందిగామ :**

నందిగామ పట్టణం రైతుపేట వెంకటేశ్వర కళ్యాణ మండపం నందు రాయుడి రవికుమార్ కుమార్తె నిశ్చయ తాంబూలాల కార్యక్రమమునకు కూటమినేతలతో కలిసి హాజరైన ఏపీ ప్రభుత్వ విప్ ఎమ్మెల్యే తంగిరాల సౌమ్య. ఈ మేరకు వారి కుటుంబ సభ్యులతో కలిసి కాబోయే నూతన వధూవరులను అక్షింతలు వేసి ఆశీర్వదించి శుభాకాంక్షలు తెలియజేశారు.

# బ్రాహ్మణుల అభివృద్ధి, సంక్షేమా నికి తెలుగుదేశం పార్టీ రానున్న రోజుల్లో ఘన విజయానికి ఆర్బిఎస్ పాటుపడాలి

## తెలుగుదేశం పార్టీ రాష్ట్ర అధ్యక్షులు బ్రాహ్మణ కార్పొరేషన్ వేమూరి ఆనంద్ సూర్యా

**ఎన్టీఆర్ జిల్లా విజయవాడ ప్రతినిధి, జులై 27 (రిపబ్లిక్ న్యూస్)**



రాష్ట్రీయ బ్రాహ్మణ సంఘటన విస్తృతస్థాయి కార్యవర్గ సమావేశం విజయవాడ, నారాయణపురం లోని జేపీ ఫంక్షన్ హాల్ నందు అంగరంగ వైభవంగా జరిగినది. ఈ సమావేశంలో 2025-27 గల రెండు సంవత్సరాలకు జాతీయ రాష్ట్ర కార్యవర్గ సభ్యులను నియమించడం జరిగింది. జీవి హనుమంతరావు ని డి ఏ సి చైర్మన్గా, అందుకూరి శ్రీమన్నారాయణ నీ డీఏసి కోఆర్డినేటర్ గా జంధ్యాల బుచ్చిబాబు ని జాతీయ అధ్యక్షులుగా కొంపెల్ల కృష్ణకుమారి ని, రాష్ట్ర మహిళా అధ్యక్షురాలుగా రాచూరి విజయలక్ష్మిని, జాతీయ మహిళా కార్యదర్శిగా ఫెంటా శేషుబాబు శర్మని, ఆధ్యాత్మిక అడ్వైజర్ గాను అయ్యప్ప దుర్గాప్రసాద్ ని, న్యాయ సలహాదారుగా రాష్ట్ర అధ్యక్షులుగా ఉన్న వేమూరి రామకృష్ణారావు ని అధ్యక్షులుగాను, ఏ ఆర్ కె మూర్తి ని రాష్ట్ర అధ్యక్షులుగా, వారణాసి దుర్గా సారధి ని జనరల్ సెక్రటరీగా, ప్రకాష్ నందిరాజును కోశాధికారిగా, బి వి వి ఎస్ శర్మ నీ ఆర్గనైజింగ్ సెక్రటరీగా, పల్లావజ్జుల ఫణికుమార్ ని అధికార ప్రతినిధి గా, సోషల్ మీడియా చీఫ్ కోఆర్డినేటర్ గా కాశీనాధుని సుధాకర్ని నియమించడం జరిగింది. రాష్ట్ర మహిళా అధ్యక్షురాలిగా మంచి కంటి ధనలక్ష్మి, రాష్ట్ర మహిళా కార్యదర్శిగా నందిరాజు కల్పన, ఉపాధ్యక్షులను, జాయింట్ సెక్రటరీలను, కోఆర్డినేటర్లను తదితర సభ్యులను నియమించడం జరిగినది. అలాగే అతి త్వరలో మండల నియోజకవర్గ జిల్లా సాయిలో పురుష , మహిళా విభాగాలను నియమించే విధంగా నిర్ణయాలు తీసుకున్నారు. ఈ నియమితులై న సభ్యులందరికీ తెలుగుదేశం పార్టీ రాష్ట్ర ఉపాధ్యక్షులు, బ్రాహ్మణ కార్పొరేషన్ మాజీ చైర్మన్ రాష్ట్రీయ బ్రాహ్మణ సంఘటన వ్యవస్థాపక అధ్యక్షులు వేమూరి ఆనంద్ సూర్య నియామక పత్రాలను అందజేయడం జరిగింది. ఈ కార్యక్రమంలో అనేకమంది సభ్యులు కూడా పాల్గొన్నారు. అనంతరం నియమితుల చేత ప్రమాణ స్వీకారం చేయించడం జరిగింది. అనంతరం సంఘటన యొక్క అభివృద్ధికి బ్రాహ్మణ సంక్షేమానికి ప్రభుత్వము నుండి ప్రభుత్వం చేత మనంచేయించు కోవలసిన పనులను చేయటాని కి నియమావళిని ఏర్పాటు చేశారు. బ్రాహ్మణుల పట్ల ప్రభుత్వం సానుకూల దృక్పథం లో ఉందని మహానాడులో అనేక తీర్మానాలు ముఖ్యమంత్రి వర్యులు చంద్రబాబు నాయుడు చేశారని అవి అన్ని అతి త్వర లోనే పూర్తవుతాయని వేమూరి ఆనంద్ సూర్య తెలిపారు.

# అధికారులు సమన్వయంతో పనిచేయాలి

## - ఎంపీపీ దేరెడ్డి చిన్న సంజీవరెడ్డి

**బండి ఆత్మకూరు, జులై 27, (రిపబ్లిక్ న్యూస్):-** బండి ఆత్మకూరు మండలం ను ప్రగతి పథంలో నడిపించేందుకు ప్రజా ప్రతినిధులు, అధికారులు కలిసికట్టుగా పనిచేయాలని మండల ప్రజా పరిషత్ అధ్యక్షులు దేరెడ్డి చిన్న సంజీవరెడ్డి అన్నారు. ఆదివారం స్థానిక మండల పరిషత్ కార్యాలయంలో సర్వసభ్య సమావేశం జరిగింది. ఈ సందర్భంగా ఎంపీపీ మాట్లాడుతూ అధికారులు విధుల పట్ల అంకిత భావంతో పనిచేయాలన్నారు.ఈ సమావేశానికి పలువురు అధికారులు సమావేశానికి హాజరు కాకపోవడం పట్ల ఆయన ఆగ్రహం వ్యక్తం చేశారు. మూడు నెలలకు ఒకసారి జరిగే సాధారణ సర్వసభ్య సమావేశానికి కూడా అధికారులు సక్రమంగా హాజరు కాకపోతే మీరు ఏవిధంగా పనులు చేస్తారని ఆయన మండిపడ్డారు. కొంతమంది అధికారులు ఎన్నిసార్లు చెప్పినా వారి పద్ధతి మార్చుకోవడం లేదని




మరోసారి ఇలాగే జరిగితే చర్యలు తప్పవని ఆయన హెచ్చరించారు. గత సర్వసభ్య సమావేశంలో సభ్యులు లేవనెత్తిన సమస్యలను ఎంతవరకు పరిష్కరించారనే విషయం చెప్పాల్సిన బాధ్యత అధికారులపై ఉందని ఆయన అన్నారు. కానీ కొంతమంది అధికారులు బాధ్యతా రాహిత్యంగా వ్యవహరిస్తున్నారన్నారు. అనంతరం అధికారులు శాఖల వారీగా వారి ప్రగతి నివేదికలు చదివి వినిపించారు. స్థానిక ప్రాథమిక ఆరోగ్య కేంద్రం వైద్యాధికారి డాక్టర్ భావన ప్రస్తుతం గ్రామాల్లో కుక్కల బెడద ఎక్కువ ఉందని సభ దృష్టికి తీసుకువచ్చారు.ప్రతిరోజు కుక్కకాటు బాధితులు చికిత్స కోసం ఆరోగ్య కేంద్రానికి రావడం జరుగుతుందని తెలిపారు. కడమలకాలువ గ్రామంలో మురుగునీరు పేరుకుపోయి దుర్గంధం వెదజల్లి ప్రజలు రోగాల బారిన పడుతున్నారని మండల ఉపాధ్యక్షులు రాగల రమణ సభ దృష్టికి తీసుకువచ్చారు. అలాగే రైతులకు యూరియా కొరత ఉందని ఆయన రైతులకు సకాలంలో యూరియా అందించే విధంగా వ్యవసాయ అధికారులు చర్యలు తీసుకోవాలని ఆయన ఏవో పవన్ కుమార్ మాట్లాడుతూ రైతులకు సరిపడా యూరియా అందుబాటులో ఉందని చెప్పారు. యూరియా కొరత అని అపోహలు నమ్మవద్దని ఆయన సర్వసభ్య సమావేశంలో తెలిపారు. ఇంకా ఏవైనా సమస్యలు ఉంటే సభ దృష్టికి తీసుకురావాలని ఎంపీపీ కోరారు.ఈ సమావేశంలో ఎంపీడీవో రామకృష్ణ వేణి, డిప్యూటీ తహసిల్దార్ గురునాథ్, మండల ఉపాధ్యక్షులు రాగల రమణ, వివిధ గ్రామాల ఎంపీటీసీలు సర్పంచులు పంచాయతీ సెక్రటరీలు తదితరులు పాల్గొన్నారు.

# శ్రీశైలం ప్రాజెక్టుకు భారీగా వరద నీరు



కర్ణాటక, మహారాష్ట్రలో భారీ వర్షాల కారణంగా కృష్ణా నదిలో నీటి ప్రవాహం పెరిగింది. తద్వారా సుంకేశుల, జూరాల నుంచి శ్రీశైలం ప్రాజెక్టుకు భారీగా వరద నీరు వస్తోంది. ఈ రెండు ప్రాజెక్టుల నుంచి శ్రీశైలంకు 1,02,580 క్యూసెక్కుల వరద వస్తోంది. ప్రస్తుతం శ్రీశైలం ఔట్ ఫ్లో 1,13,115 క్యూసెక్కులుగా నమోదైంది. ఒక గేటు ద్వారా 26,698 క్యూసెక్కుల నీటిని నాగార్జునసాగర్ కు విడుదల చేశారు. పోతిరెడ్డిపాడు హెడ్ రెగ్యులేటరీ నుంచి 20 వేల క్యూసెక్కులు విడుదల చేశారు. ఎడమ గట్టు విద్యుత్ కేంద్రం నుంచి 35,315 క్యూసెక్కులు, కుడి గట్టు విద్యుత్ కేంద్రం నుంచి 31,102 క్యూసెక్కుల నీటిని విడుదల చేశారు. శ్రీశైలం ప్రాజెక్టు పూర్తిస్థాయి నీటిమట్టం 885 అడుగులు కాగా... ప్రస్తుతం 882 అడుగుల నీటిమట్టం ఉంది. శ్రీశైలం ప్రాజెక్టు పూర్తి నీటి నిల్వ సామర్థ్యం 215.80 టీఎంసీలు. ప్రస్తుతం ప్రాజెక్టులో 198.81 టీఎంసీలు నీరు నిల్వ ఉంది.

# క్యూబాకు సంఘీభావం తెలుపుదాం

## - అమెరికా సామ్రాజ్యవాధాన్ని వ్యతిరేకిద్దాం

### :-ఏ.రాజశేఖర్, బి. రామేశ్వరరావు(ఏఐకేఎస్ జిల్లా నాయకులు)

**పాములపాడు జులై 27 రిపబ్లిక్ న్యూస్:-**








యువ అమెరికా ఖండంలోని ఏకైక సోషలిస్టు దేశమని ప్రపంచ కార్మిక వర్గానికి క్యూబా స్ఫూర్తిదాయకమని ఆంధ్రప్రదేశ్ రైతు సంఘం జిల్లా ప్రధాన కార్యదర్శి ఏ.రాజశేఖర్, జిల్లా నాయకులు బి. రామేశ్వరరావు లు అన్నారు. క్యూబాను సందీప్ తెలిపేందుకు ఆంధ్రప్రదేశ్ రైతు సంఘం ఆధ్వర్యంలో పాములపాడు మండలంలోని, లింగాల గ్రామంలో ఆంధ్రప్రదేశ్ రైతు సంఘం ఆధ్వర్యంలో విరాళాలు సేకరించడం జరిగింది. ఈ సందర్భంగా ఆంధ్రప్రదేశ్ రైతు సంఘం జిల్లా ప్రధాన కార్యదర్శి ఏ. రాజశేఖర్, ఆంధ్రప్రదేశ్ రైతు సంఘం జిల్లా నాయకులు బి. రామేశ్వరరావు లు మాట్లాడుతూ విద్యా వైద్యం పూర్తిగా ప్రజల హక్కు నేటికీ ఒక్క శాతం కూడా ప్రైవేట్ రంగం క్యూబాలో అడుగుపెట్టలేకపోయిందని అన్నారు. సోషలిస్టు విధానాలను సంపూర్ణంగా అమలు చేస్తున్న అమెరికా ఖండంలో ఉన్న క్యూబా దేశం అని అన్నారు. ప్రపంచమంతా మానవత్వం అంటే ఏమిటో ఆపదలో ముఖ్యంగా కోవిడ్ కాలంలో చాటిన దేశం క్యూబా అని కోవిడ్ కాలంలో 52 దేశాలకు ప్రత్యక్షంగా మందులు వైద్య పరంగా సేవలు అందించి క్యూబా సహాయపడిందని అన్నారు. అనేక దేశాలకు వేలాది మంది వైద్యులను పంపించిన దేశం క్యూబా అని అన్నారు. బ్రిటన్ దేశపు ప్రయాణికుల ఓడను కోవిడ్ ఉందనే కారణంతో బ్రిటన్ లోనే ఏ పోర్టులోకి అనుమతించకపోతే క్యూబా తమ దేశానికి ఆ ( హవానా) ఓడను ఆహ్వానించి వైద్యం చేసి, తిరిగి పంపిన ఘనత క్యూబాది అని అన్నారు. కావున సోషలిస్టు క్యూబా ప్రజలను ఆదుకోవడం నేడు ప్రపంచ కార్మిక,రైతు, ప్రజల కర్తవ్యం అని అన్నారు. ఢిల్లీలో ఏర్పడిన క్యూబా సంఘీభావ కమిటీ సంఘీభావ నిధికి పిలుపునివ్వడం జరిగింది. దీనికి స్పందనగా ఆంధ్రప్రదేశ్ రైతు సంఘం ఆధ్వర్యంలో చేపట్టిన సంఘీభావ నిధి సేకరణ కార్యక్రమానికి విరాళాలు అందించి తోడ్పడాలని, అమెరికా సామ్రాజ్యవాధాన్ని వ్యతిరేకించాలని వారు కోరారు. ఈ కార్యక్రమంలో ఆంధ్రప్రదేశ్ రైతు సంఘం మండల కార్యదర్శి టి.వెంకటేశ్వరరావు, నాయకులు బాల యేసు, ఎస్.ఆర్. రమణ, టైలర్ రమణ, రాజు, రమణమ్మ, తదితరులు పాల్గొన్నారు.



# ఎన్నిసార్లు చెప్పిన తీరని సమస్య

**రాయికల్. జూలై 27.( రిపబ్లిక్ న్యూస్)**
రాయికల్ పట్టణంలోని 8వ వార్డులో విశ్వశాంతి స్కూల్ ఎదుట ఉన్న హైమాస్ లైట్లు గత కొద్ది రోజులుగా వెలగటం లేదు దాని వల్ల హైస్కూల్లో 10 వ తరగతి చదివే విద్యార్థులకు ఇబ్బంది కలగడం వల్ల అధికారులకు ఎన్ని సార్లు చెప్పిన పట్టించుకోవడం లేదు కావున మున్సిపల్ అధికారులు స్పందించి సమస్య తీర్చాలి అని మనవి.





10 వ తరగతి చదివే విద్యార్థులకు ఇబ్బంది అవుతుందని చాలా సార్లు మున్సిపల్ అధికారులకు చెప్పిన పట్టించుకోవడం లేదు కనీసం ఇప్పటికైనా అధికారులు స్పందించాలని కోరుతున్నాం
**దువ్వాక రాజరెడ్డి**
**రాయికల్ పట్టణ కాంగ్రెస్ 7వ వార్డు ఇంచార్జ్**



మొన్న జరిగిన ఫోన్ ఇన్ కార్యక్రమంలో స్వయంగా నేను కమిషనర్ గారికి చెప్పిన దీనిపై ఇప్పటికీ స్పందించలేరు కనీసం ఇప్పటికైనా స్పందించాలి అని మనవి
**కడకుంట్ల నరేష్**
**రాయికల్ పట్టణ కాంగ్రెస్ 8వ వార్డు ఇంచార్జ్**

## మా వారసత్వ భూమిని కాపాడి, మా చిన్నాన్న వాళ్ళు నుండి మా ప్రాణాలను కాపాడండి

### ముఖ్యమంత్రి,కి దండి కుప్పం గ్రామ నివాసి వెంకటేష్ నాయుడు ఆవేదన





**కుప్పం,జూలై 27 (రిపబ్లిక్ న్యూస్ )** శాంతిపురం మండలం,దండి కుప్పం గ్రామ నివాసి, అయినా వెంకటేశ్ నాయుడు 65, భార్య 54 వీరికి ఐదు మంది ఆడపిల్లలు, ఆర్థికంగా వెనుకబడి ప్రతిరోజు కూలి చేసుకుని బతుకుతున్నారు, అయితే వీరి వారసత్వంగా వస్తున్న భూమిని వీళ్ళ చిన్నాన్న కొడుకులు కత్తులతో బెదిరించి, దాడి చేసి అసభ్యకరమైన పదాలతో దూషించి నీకు ఐదు మంది ఆడపిల్లలు ఉన్నారు, నీకెందుకు భూమి అని, నీకేం తెలీదు మేము చెప్పినట్టు చెయ్ అని,వారసత్వంగా వస్తున్న 7. 65 సెంట్లు భూమిని మా బంధుమిత్రులు( చిన్నాన్న) వాళ్ళు ఏ మర్చి, బెదిరిస్తూ, కబ్జా చేసుకుంటున్నారని, స్థానిక దండి కుప్పం గ్రామనివసి ముఖ్యమంత్రి గారికి తమ భూమిని కాపాడి, నాకు న్యాయం చేయాలని కోరారు.సురేష్,, చిన్నక్క, మంజునాథ్, చంద్రమ్మ, అంబిక, ప్రమీల, కార్తీక్, నరసింహ,మరియు,కుటుంబ సభ్యులు, విరందరు కలిసి, వెంకటేష్ నాయుడు, మరియు ఆడబిడ్డ లపైన పలుమార్లు దాడి చేసి,బెదిరించి వున్నా 7.65 సెంట్లలో భూమి లో 1ఎకరా భూమి ని ఇచ్చి ఒరిజినల్ డాక్యుమెంట్స్ అంతా వారి పేరు మీద చేయించుకున్నారు, ఇదేంటోని ప్రశ్నిస్తే లాక్కుని ఆడబిడ్డలను చూడకుండా పట్టపగలు అందరూ చూస్తుండగానే ఉరివేసే ప్రయత్నం చేశారు ఈ దుర్ఘటన పైన సుమారు 7 8 సార్లు రాళ్ల బుదుగురు పోలీస్ స్టేషన్ లో కంప్లైంట్ చేసినా కూడా మాకున్యాయం జరిగిన పరిస్థితి, పెద్ద మనుషులందరూ కూడా మాకు న్యాయం చేయలేదు, మా చిన్నాన్న వాళ్ళు బహిరంగంగా మిమ్మల్ని చంపేస్తాం అంటూ బెదిరిస్తున్నారు, వీరి నుండి మాకు ప్రాణహాని ఉంది, దయచేసి ముఖ్యమంత్రివర్యులు మరియు ఉపముఖ్యమంత్రి పవన్ కళ్యాణ్ గారు పోలీస్ చిత్తూరు ఎస్పీ గారు దీనిపైన స్పందించి మా భూమిని మాకిప్పించి, మా ప్రాణాలకు రక్షణ కల్పించాలని తెలియజేస్తున్నాం, మాకు న్యాయం జరగని పక్షంలో మేమందరు కూడా ఆత్మహత్య సిద్ధంగా ఉన్నాం.

## ఘనంగా హిమాలయ రెడి మిక్స్ కాంక్రీట్ వర్క్స్ ప్రారంభోత్సవ కార్యక్రమం పాల్గొన్న కోరుట్ల వివిధ పార్టీల నాయకులు




**మెట్టుపల్లి: జగిత్యాల జిల్లా: రిపబ్లిక్ న్యూస్:-**మెట్ పల్లి మండలం మారుతి నగర్ లో హిమాలయ రెడీమిక్స్ కాంక్రీట్ వర్క్స్ ప్రారంభోత్సవ కార్యక్రమంలో ఆదివారం చేపట్టారు ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా కోరుట్ల ఎమ్మెల్యే సంజయ్, మాజీ ఎమ్మెల్యే విద్యా సాగర్ రావు నియోజకవర్గ కాంగ్రెస్ పార్టీ ఇంచార్జ్ జువ్వాడి నర్సింగరావు,ఏఎంసీ చైర్మన్ కూన గోవర్ధన్ విచ్చేసి ప్రారంభోత్సవ కార్యక్రమంలో పాల్గొన్నారు.
ఈ సందర్భంగా విచ్చేసిన నాయకులకి హిమాలయ రెడీమిక్స్ కాంక్రీట్ వర్క్స్ నిర్వాహకులు శాలువాతో సన్మానించారు ఈ కార్యక్రమంలో కోరుట్ల నియోజకవర్గ బి ఆర్ స్, కాంగ్రెస్ పార్టీల వివిధ హెూదాల నాయకులు కార్యకర్తలు హిమాలయ రెడీమిక్స్ కాంక్రీట్ వర్క్స్ నిర్వాహకులు తదితరులు పాల్గొన్నారు.









# తాండూరు పర్యటనకు వస్తున్న డిప్యూటీ సీఎం, మంత్రులను స్థానిక సమస్యలపై అడ్డుకుంటాం

### బిజెపి రాష్ట్ర కార్యవర్గ సభ్యులు ఉప్పరి రమేష్

**తాండూరు జూలై 27 (రిపబ్లిక్ న్యూస్)**
తాండూరు ప్రాంతంలో నెలకొన్న సమస్యలు, నాసిరకం పనుల తీరు పై ప్రభుత్వాన్ని ప్రశ్నించేందుకు సిద్ధంగా ఉన్నామని, అందుకోసం తాండూరు పర్యటనకు వస్తున్న డిప్యూటీ సీఎం తో పాటు మంత్రులను అడ్డుకొని తీరుతామని బిజెపి రాష్ట్ర కార్యవర్గ సభ్యులు యు రమేష్ కుమార్ అన్నారు. ఆదివారం
తాండూరు పట్టణ సమీపంలోని కాగ్న వాగు పై ఏర్పడిన రంధ్రం ను, నాసిరకం పనులను ఆయన బిజెపి నాయకులతో కలిసి పరిశీలించారు. ఈ సందర్భంగా యు. రమేష్ కుమార్ మాట్లాడుతూ.. రెండు సంవత్సరాల లోపే తాండూర్ బ్రిడ్జి పై ఏర్పడిన రంధ్రం నాసిరకంగా పనులు జరిగాయని తెలుస్తుందని అన్నారు. నాసిరకంగా వంతెననిర్మించిన కాంట్రాక్టర్ అందుకు సంబంధించిన పాలకుల పై చర్యలు తీసుకోవాలని డిమాండ్ చేశారు. రెండు సంవత్సరాలు కూడా పూర్తికాకుండానే 16 కోట్లతో



నిర్మించిన వంతెన శిథిలం అవడం పై మండిపడ్డారు. దీనికి బాధ్యులైన వారిపై చర్యలు తీసుకోవాలని అన్నారు అలాగే తాండూర్లో అనేక సమస్యలు నెలకు ఉన్నాయని ముఖ్యంగా రోడ్ల సమస్యలు నిర్మాణ పనులు పూర్తి కాకపోవడం ఇలాంటి సమస్యలు చాలా ఉన్నాయని చెప్పుకొచ్చారు వీటి సమస్యలను ప్రభుత్వం దృష్టికి తీసుకునే విధంగా చర్యలు చేపడతామని అన్నారు. ఈనెల



29న తాండూరు పర్యటనకు వస్తున్న డిప్యూటీ సీఎం బట్టి విక్రమార్క, మంత్రులను స్థానిక సమస్యల పై చర్యలు తీసుకునేందుకు వారిని అడ్డుకుంటామని చెప్పారు. ఈ కార్యక్రమంలో తాండూర్ పట్టణ బీజేపీ అధ్యక్షులు నాగారం మల్లేశం, బిజెపి జిల్లా కార్యదర్శి, కృష్ణ ముదిరాజ్, భద్రేశ్వర్, మరియు సాహూ శ్రీలత, అంతారం కిరణ్, తదితరులు ఉన్నారు

# 200 మంది యువత భారీ ఎత్తున టీడీపీ లో చేరిక







**కర్నూలు ప్రతినిధి (రిపబ్లిక్ న్యూస్ జూలై 27)**
టీడీపీ పార్టీ సిద్ధాంతాలు మరియు యువ నాయకులు గౌరు జనార్ధన్ రెడ్డి ఆశయాలు నచ్చి పాణ్యం నియోజకవర్గంకల్లూరు అర్బన్ 16 వార్డ్ లకి చెందిన యువత కల్లూరు అర్బన్ కన్వీనర్ పెరుగు పురుషోత్తం రెడ్డి ఆధ్వర్యంలో 200 మంది యువకులు నేడు మాధవి నగర్ ఎమ్మెల్యే క్యాంపు కార్యాలయం నందు పాణ్య%శీ% నియోజకవర్గ%శీ% యువ నాయకులు గౌరు జనార్ధన్ రెడ్డి మరియు ఉమ్మడి జిల్లా టీడీపీ సీనియర్ నాయకులు, నందికొట్కూరు నియోజకవర్గం టిడిపి ఇన్చార్జి గౌరు వెంకట రెడ్డి సమక్షంలో టీడీపీ లో చేరడం జరిగింది ఈ సందర్భంగా ప్రతి ఒక్కరికీ పార్టీ కండువా కప్పి టీడీపీ లోకి సాధారంగా ఆహ్వానించిన గౌరు జనార్ధన్ రెడ్డి మరియు గౌరు వెంకట రెడ్డి
యువత భవిష్యత్తుని ఆలోచించే నాయకులు కేవలం మన ముఖ్యమంత్రి శ్రీ నారా చంద్రబాబు నాయుడు మాత్రమే అని తెలియచేసిన గౌరు జనార్ధన్ రెడ్డి తెలిపారు
నూతనంగా చేరిన యువతకు రాబోవు మరింత మంచి భవిష్యత్తు ఉంటుందని దానికి నా పూర్తి సహకారం ఎల్లప్పుడూ ఉంటుందని భరోసానిచ్చిన గౌరు జనార్ధన్ రెడ్డి తెలుగుదేశం పార్టీ లోకి చేరడం చాలా సంతోషంగా ఉంది అని ముక్తకంఠంతో చెప్పిన యువకులు
పార్టీ లో చేరిన యువకులు హరి సాయినాథ్ రెడ్డి, కిరణ్,సూరి,కిషోర్ ,నరసింహ,గౌతమ్, మల్లేష్,శ్రీనివాసులు,విజయ్ మోహన్,చిన్న,నితిన్,బబ్లు, వేదాంత్,విగ్నేష్ చేరారు ఈ కార్యక్రమం లో మాజీ మార్కెట్ యార్డ్ చైర్మన్, కల్లూరు అర్బన్ కన్వీనర్ పెరుగు పురుషోత్తం రెడ్డి తెలుగు యువత రాష్ట్ర ప్రధాన కార్యదర్శి ప్రభాకర్ యాదవ్, వాణిజ్య విభాగం అధ్యక్షుడు బ్రాహ్మణ పల్లె నాగిరెడ్డి గారు,మురళి గౌడ్,కిరణ్,టెలికాం నగర్ శ్రీకాంత్ తదితరులు పాల్గొన్నారు

# తెలంగాణలో బీఆర్ఎస్ హయాంలో అన్ని నాసిరకం పనులే..

### కాళేశ్వరం నుంచి తాండూర్ వరకు.. నాసిరక పనుల బాధ్యులను గుర్తించి చర్యలు తీసుకుంటాం ఎమ్మెల్యే మనోహర్ రెడ్డి

### -తాండూరు కాగ్న నది బ్రిడ్జికి పడిన రంద్రాన్ని పరిశీలించిన ఎమ్మెల్యే మనోహర్ రెడ్డి

**తాండూరు జూలై 27 (రిపబ్లిక్ న్యూస్)**
రాష్ట్ర వ్యాప్తంగా గత బిఆర్ఎస్ ప్రభుత్వం హయంలో కట్టిన కాళేశ్వరం బ్రిడ్జి అయినా.. ప్రాజెక్ట్ అయినా.. నేడు తాండూరు కాగ్న బ్రిడ్జి అయినా వారి కళ్ళముందే కుంగిపోవడం వాళ్ళ పనితనకే నిదర్శనమని తాండూరు ఎమ్మెల్యే బుయ్యని మనోహర్ రెడ్డి అన్నారు.
వికారాబాద్ జిల్లా తాండూరు నియోజకవర్గంలో మహబూబ్నగర్ - తాండూరు అంతర్ జిల్లాను కలిపే రోడ్డు మార్గంలో కాగ్నా నది పై రూ. 16 కోట్ల 80 లక్షలతో నిర్మించిన బ్రిడ్జి ప్రారంభించిన 2 సంవత్సరాలకే భారీ రంధ్రం పడింది. ఈ విషయం తెలుసుకున్న ఎమ్మెల్యే మనోహర్ రెడ్డి, తాండూర్ సబ్ కలెక్టర్ ఉమా శంకర్ ప్రసాద్ తో కలిసి ఎమ్మెల్యే రంధ్రం పడిన బ్రిడ్జి ప్రాంతాన్ని పరిశీలించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ..గత పాలకుల నిర్లక్ష్యంతోనే బ్రిడ్జి



ధ్వంసమైయిందని ఆయన ఆరోపించారు.
తాండూరులో కాగ్న నదిపై నిర్మించిన ప్రధాన బ్రిడ్జి కేవలం 2 సంవత్సరాలోపే కుంగిపోవడం చూస్తుంటే..గత పాలకులకు ప్రజలపై కాదు కమీషన్లపై ఎంత శ్రద్ధ ఉందో అర్థమవుతుందని అన్నారు.రాష్ట్రంలో కాళేశ్వరం ప్రాజెక్టు అయిన నేడు తాండూర్ బ్రిడ్జి అయినా వారి పనితీరుకు నిదర్శనమని అన్నారు.త్వరలోనే బ్రిడ్జి నిర్మాణం పై పూర్తి



విచారణ చేసి ప్రభుత్వ పరమైన చర్యలు తీసుకుంటామన్నారు. అలాగే రాకపోకలు కొనసాగించాలా లేదా అనేది ఇంజనీరింగ్ అధికారుల తో చర్చించిన తర్వాత వెల్లడిస్తామని అన్నారు. ఈ ప్రాంతంలో అన్ని చర్యలు తీసుకుంటున్నట్లుగా పేర్కొన్నారు ఎమ్మెల్యే వెంట మార్కెట్ కమిటీ చైర్మన్ బాల్ రెడ్డి, యువ నాయకులు బంటు వేణు,ప్రజాప్రతినిధులు, అధికారులు, నాయకులు తదితరులు ఉన్నారు.

# నందవరం లో భారీ జన సంద్రోహం మధ్య లో బాబు మేనిఫెస్టో రీ కాలింగ్ మండల విస్తృత స్థాయి సమావేశం

**కర్నూలు ప్రతినిధి (రిపబ్లిక్ న్యూస్ జూలై 27)**
ఎమ్మిగనూరు నియోజకవర్గం నందవరం మండలంలో ఎమ్మిగనూరు నియోజకవర్గ వైయస్ఆర్ కాంగ్రెస్ పార్టీ ఇంచార్జి శ్రీమతి బుట్టా రేణుక ,పార్టీ సీనియర్ నాయకులు బుట్టా శివ నీలకంఠ ఆదేశాల మేరకు నందవరం మండలం కన్వీనర్ శివారెడ్డి గౌడ్ ఆధ్వర్యంలో నందవరం మండల కేంద్రంలో మునిస్వామి సినిమా టాకీస్ హాల్ లో మండల విస్తృత స్థాయి బాబు షూరిటీ మోసం గ్యారంటీ బాబు మేనిఫెస్టో రీ కాలింగ్ కార్యక్రమాన్ని ముందుగా శివాలయంలో ప్రత్యేక పూజలు చేసి,భారీ జనసంద్రహం లో ర్యాలీతో వెళ్లి ఈ కార్యక్రమాన్ని నిర్వహించారు.
శ్రీమతి బుట్టా రేణుక మాట్లాడుతూ రాష్ట్రంలో ప్రస్తుతం ముఖ్యమంత్రి చంద్రబాబునాయుడు చేసే పరిపాలనకు గతంలో వైసీపీ పరిపాలనలో జగన్మోహన్ రెడ్డి చేసిన పరిపాలనకు తేడా ప్రజలకు వివరించాలని,ఎన్నికల ముందు అధికారం కోసం చంద్రబాబు అనేక హామీలు ఇచ్చారు,కాని ఇప్పుడు ఏడాది గడిచినా వాటిని అమలు చేయలేదని,రైతులను మోసం చేసిన కూటమి ప్రభుత్వం ఇన్స్రెన్స్ పేరు తో రైతులు ఒక్క హెక్టరుకు 2500 వరకు చెల్లించాలని,చెల్లించిన ఇన్స్రెన్స్ వస్తుందో లేదో అని రైతులు దిగులు పడుతున్నారని,వైయస్ఆర్ కాంగ్రెస్ పార్టీ ప్రభుత్వంలో రైతుల ఒక్క రూపాయి చెల్లిస్తే ఇన్స్రెన్స్ వర్తించిందని గుర్తు చేశారు,ఇప్పుడున్న ఈ కూటమి ప్రభుత్వంలో ఒక్క యూరియ బస్త కావాలంటే ఉదయం నుంచి రైతులు లైన్ లో నిలబడాలి నిలబడాల్సి వస్తుందని,ఆడబిడ్డ నిధి అని హామీ ఇచ్చి ఇప్పుడు అమలు చేయమంటే రాష్ట్రాన్ని అమ్మేయాలని అంటున్నారు, 30 సంవత్సరాలు అనుభవం అని చెప్పుకునే మీకు అప్పుడు




తెలియలేదా అని,బస్సుల్లో మహిళలకు ఉచితంగా ప్రయాణం అని హామీ ఇచ్చి ఇంతవరకు అమలు చేయలేదు అని,సంవత్సరానికి మూడు సిలిండర్ అని అది కూడా సరిగ్గా పనిచేయలేదని,నిరుద్యోగ యువతకు నెలకు ?3000 వరకూ భృతి అందిస్తామని ఎన్నికల ముందు హామీ ఇచ్చి కానీ ప్రభుత్వం ఏర్పడి 16 నెలలు గడిచినా ఇప్పటివరకు ఒక్క రూపాయి కూడా నిరుద్యోగుల ఖాతాల్లో పడలేదు అని,50 సంవత్సరాలకె పింఛన్ ఇస్తామని ఇప్పటి వరకు ఇది అమలు చేయలేదని, కేవలం 1000 రూపాయలు పెంచి గొప్పలు చెప్పుకుంటున్నారని,
మోసకారి చంద్రబాబు మోసం చేయడంలో దిట్ట అని ఈవిషయాలన్నీ ఇంటింటికి వెళ్లి ప్రజలకు వివరించాలన్నారు.అలాగే కూటమి ప్రభుత్వ వైఫల్యాలను ఎండ గట్టాలని అని వైఎస్సార్సీపీ రీపీ శ్రేణులకు పిలుపునిచ్చారు. బాబు ష్యూరిటీ-మోసం గ్యారెంటీ కార్యక్రమం ఉద్దేశం ఇదేనని చెప్పారు.ప్రజలకు ఇచ్చిన బ్రోచర్లోని క్యూఆర్ కోడ్ ను స్కాన్ చేస్తే చంద్రబాబు మోసాలు తేటతెల్లమవుతాయని చెప్పారు.ప్రస్తుతం కూటమి ప్రభుత్వాన్ని నిలదీసే విధంగా ప్రజలకు ప్రతి కార్యకర్త అవగాహన కల్పించి వైసీపీ కార్యకర్తలు ప్రతి ఒక్కరు గడపగడపకు తిరిగి వైసిపి బలోపేతం చేసి రానన్న ఎన్నికల్లో





వైఎస్ జగన్మోహన్ రెడ్డిని ముఖ్యమంత్రిని చేసుకోవాల్సిన బాధ్యత మనదేనన్నారు.రీ కాల్ చంద్రబాబు మేనిఫెస్టో గురించి క్లుప్తంగా వివరించి ప్రతి గడపకు చంద్రబాబు నాయుడు చేసిన మోసాలను వివరించాలని ప్రతి గ్రామాలలో ఈ కార్యక్రమం విజయవంతంగా నిర్వహించడానికి కృషి చేయాలని కార్యకర్తలకు పిలుపునిచ్చారు.ఈ కార్యక్రమంలో నందవరం మండలం కన్వీనర్ శివారెడ్డి గౌడ్,రాష్ట్ర మేధావుల ఫోరం ప్రధాన కార్యదర్శి కనకవీడు లక్ష్మీకాంత్ రెడ్డి, రాష్ట్ర బీసీ సెల్ సంయుక్త కార్యదర్శి ముగతి విరుపాక్షి రెడ్డి, రాష్ట్ర రైతు విభాగం అధికారప్రతినిధి గడ్డం నారాయణరెడ్డి,జెడ్పిటిసి నిఖిల్ చక్రవర్తి,సర్పంచ్ సావిత్రమ్మ, నియోజకవర్గ వివిధ విభాగాల అధ్యక్షులు నాయకులు పాల్గొన్నారు

# బౌద్ధులను వేధిస్తున్న అన్నమయ్య జిల్లా ఎస్పీ పై చర్యలు తీసుకోవాలి

## భారతీయ అంబేద్కర్ సేన మరియు బుద్ధ అంబేద్కర్ సమాజ్ రౌండ్ టేబుల్ సమావేశంలో వక్తల డిమాండ్



**విజయవాడ,జులై 27 (రిపబ్లిక్ న్యూస్)**
అన్నమయ్య జిల్లా మదనపల్లిలో బుద్ధుడు కొండపైన బుద్ధుడి విగ్రహాన్ని ధ్వంసం చేసిన నిజమైన నిందితులపై చర్యలు తీసుకోకుండా బుద్ధ అంబేద్కర్ సమాజ్, భారతీయ అంబేద్కర్ సేన వ్యవస్థాపకులు పిటిఎం శివప్రసాద్, శ్రీ చందు బహుజన సేన రాష్ట్ర అధ్యక్షుడు,ఇతర బౌద్ధ ఉపాసకులపై అక్రమ కేసులు పెట్టి వేధిస్తున్న అన్నమయ్య జిల్లా ఎస్పీ విద్యాసాగర్ నాయుడు గారిని వెంటనే సస్పెండ్ చేసి ఆయన పైన ఎస్సీ ఎస్టీ అత్యాచారాల చట్టం సెక్షన్ 4 ప్రకారం (విధి నిర్వహణలో నిర్లక్ష్యం) కేసు నమోదు చేయాలని ధ్వసం చేసిన బుద్ధ విగ్రహాన్ని పునర్ నిర్మించి బుద్ధ అంబేద్కర్ సమాజ్ కి అప్పజెప్పాలని ఆదివారం ఉదయం విజయవాడ ప్రెస్ క్లబ్ నందు జరిగిన రౌండ్ టేబుల్ సమావేశం నందు పాల్గొన్న వక్తలు డిమాండ్ చేశారు.ఈ సమావేశంలో పాల్గొన్న భారతీయ అంబేద్కర్ సేన కేంద్ర సమన్వయకర్త దుర్గం సుబ్బారావు భారతీయ అంబేద్కర్ సేన రాష్ట్ర అధ్యక్షులు యు. గణపతి,భారతీయ అంబేద్కర్ సేన రాష్ట్ర అధికార ప్రతినిధి ముత్యాల మోహన్ మాట్లాడుతూ గత రెండు దశాబ్దాలకు పైగా బౌద్ధుల ఆధ్యాత్మిక కేంద్రంగా వెలసిల్లుతున్న మదనపల్లి బుద్ధ విహార్ లోని బుద్ధుడి విగ్రహ ద్వంషాన్ని ప్రశ్నించినందుకు ప్రముఖ బౌద్ధ ఉపాసకులు పిటిఎం శివప్రసాద్ను మానసికంగా వేధించి జిల్లా ఎస్పీ ఇతర పోలీస్ ఉన్నతాధికారులు ఆయనను శారీరకంగా మానసికంగా వేధించగా చివరకు ఆయన గుండెకు ఆపరేషన్ చేయించుకోవాల్సిన పరిస్థితికి కారణమయ్యారని అన్నారు వెంటనే ఎస్పీపై
చర్యలు తీసుకోవాలనిరాష్ట్ర ప్రభుత్వాన్ని వారు డిమాండ్ చేశారు.ఈ సమావేశంలో పలు రాజకీయ పార్టీలు, ప్రజా సంఘాల నాయకులుబాస్ గౌరవ అధ్యక్షులు దుర్గం సుబ్బారావు,(బి ఎస్ ఐ) వ్యవస్థాపక అధ్యక్షులు బేతాళ సుదర్శన్, (ఆర్ పి ఐ) స్టేట్ జనరల్ సెక్రెటరీ వినయ్, భారతీయ అంబేద్కర్ సేన రాష్ట్ర అధ్యక్షులు యు గణపతి, (డి హెచ్ పి ఎస్) సంగుల పేరయ్య, (టి యు సి ఐ) ప్రసాద్ బాబు, (పౌర హక్కుల సంఘం), కే విగ్నేష్, ప్రజాస్వామ్య గణతంత్ర వాది మావో సియంగ్, (బిసి .బి డబ్ల్యు) నారాయణస్వామి, (కెవిపిఎస్) రాష్ట్ర ఉపాధ్యక్షులు జి నటరాజు, (డి.ఎస్.పి) రాష్ట్ర ప్రధాన కార్యదర్శి బి పుష్పరాజు, (పూలే అంబేద్కర్ రాజ్యాధికార సమితి) నమ్మి అప్పారావు, సిపిఐ, సిపిఎం, ఎన్ మోహన్ కుమార్ ధర్మ (ఏరుకుల హక్కుల పోరాట సమితి), (వి సి కె పార్టీ) రాష్ట్ర అధ్యక్షురాలు జయసుధ, (బహుజన సేన) రాష్ట్ర అధ్యక్షులు శ్రీ చందు, బాస్ రాష్ట్ర అధికార ప్రతినిధి ముత్యాల మోహన్, (జె డి ఆర్ ఎఫ్) రాష్ట్ర అధ్యక్షులు పూల తోట కృష్ణ,బాస్ రాష్ట్ర నాయకులు, తమ్మిన గంగాధర్, పుట్టల్ల రమణ , ఇర్ల రమణ,సుందర్ రాజు, సాల్మన్ రాజు, రవికుమార్, బంగార్రాజు, కిషోర్ పాల్, ఆశీర్వాదమ్మ, శ్రీపతి పాల్గొని మద్దతు తెలిపారు.

# లయన్స్ క్లబ్ వారిచే గొప్పగాఉచిత వైద్య శిబిరం








**శాంతిపురం (రిపబ్లిక్ న్యూస్ జూలై 27)**
కుప్పం నియోజకవర్గం కుప్పం టౌన్ నందుఈ రోజు బి. ఆర్. డి హాస్పిటల్ నందు లయన్స్ క్లబ్ ఆఫ్ కుప్పం వారియర్స్ ఆధ్వర్యంలో బ్రెయిన్స్ హాస్పిటల్ మరియు అల్టియస్ హాస్పిటల్ బెంగళూరు వారిచే ఉచిత గుండె, న్యూరో మరియు ఈ. ఎన్. టి. శిబిరం దిగ్విజయంగా జరిగింది. ఈ శిభిరానికి 200 మందికి పైగా హాజరు అయ్యారు. వారిలో 25 మందికి ఉచిత గుండె %డ% న్యూరో శస్త్రచికిత్సకు సిఫార్సు చేయడం జరిగింది అదేవిదంగా ఉచితంగా ఈ సి జి %డ% 2డి ఎకో పరీక్షలు చేసి అవసరమైన వాళ్లకి ఉచితంగా మందులు పంపిణీచేశారు. . ఈ సందర్భంగా బి. ఆర్. డి హాస్పిటల్ అధినేత డా. సురేష్ బాబు మరియు లయన్స్ క్లబ్ అడ్వైజర్ మహేష్ మాట్లాడుతూ కుప్పం ప్రాంత ప్రజల కోసం కార్పొరేట్ స్థాయి వైద్య సేవలు అందించాలానే ఉద్దేశంతో ఇలాంటి ఉచిత శిబిరాలు నిర్వహిస్తున్నామని ఈ అవకాశాన్ని కుప్పం ప్రాంత ప్రజలు సద్వినియోగం చేసుకోని ఆరోగ్య కుప్పంగా తీర్చిదిద్దాలని పిలుపునిచ్చారు . అలాగే బ్రెయిన్స్ హాస్పిటల్ మరియు అల్టియస్ హాస్పిటల్ యాజమాన్యానికి కృతజ్ఞతలు తెలియజేశారు. ఈ కార్యక్రమంలో డా. హరికిరణ్, డా. నితిన్, లయన్స్ క్లబ్ సభ్యులు సెల్వం, సెంథిల్ కుమార్, శివ ప్రసాద్, చరణ్, ప్రసాద్, డా. కృష్ణమూర్తి డా. వరదరాజులు ,



%ూ=ూ% లు రాజకుమార్, పురుషోత్తం,మణి, మరియు వైద్య సిబ్బంది పాల్గొన్నారు. పెద్ద సంఖ్యలో ప్రజలు పాల్గొన్నారు

# అభివృద్ధికి ఆమడ దూరంలో రేగుంట (13వ వార్డు).





**మెట్ పల్లి:జగిత్యాల జిల్లా రిపబ్లిక్ న్యూస్ :-**
జగిత్యాల జిల్లా మెట్ పల్లి మున్సిపల్ పరిధిలోని ప్రస్తుత 13వ వార్డు(రేగుంట గ్రామం)కు బస్సు సౌకర్యం,రోడ్లు, హాస్పిటల్, మార్కెట్ యార్డ్,స్మశాన వాటిక లేక అవస్థలు పడుతున్నామని గ్రామస్థులు అన్నారు.మెట్ పల్లి మున్సిపల్ కు మూడు కిలోమీటర్ల దూరంలో గల ఇదే చిన్న గ్రామం నుండి పారిశ్రామికవేత్తలు, ఎంపి స్థాయి రాజకీయ నాయకులు ఉన్నప్పటికీ అభివృద్ధికి ఆమడ దూరంలో ఉందని గ్రామస్తులు అన్నారు.ఈ సందర్భంగా గ్రామస్తులు మాట్లాడుతూ.... మెట్ పల్లి పట్టణానికి కూత వేటు దూరంలో గల 13 వ వార్డు రేగుంట గ్రామం అభివృద్ధికి నోచుకోలేదని గ్రామానికి రోడ్డు రవాణా, బస్సు, మార్కెట్ యార్డు, చివరి మజిలి అయినటువంటి స్మశానం కూడా నిర్మాణానికి నోచుకోలేదని గ్రామస్తులు ఆవేదన వ్యక్తం చేశారు. మూడుసార్లు శిలాఫలకాలు నిర్మించి స్మశాన వాటిక అభివృద్ధి చేస్తున్నామని ప్రగల్బాలు పలికి అధికారులు,రాజకీయ నాయకులు నిధులను దోచుకు తిన్నారని గ్రామస్తులు ఆగ్రహం వ్యక్తం చేశారు. ఇప్పటికైనా అధికారులు,రాజకీయ నాయకులు 13 వ వార్డు రేగుంట గ్రామం పై ప్రత్యేక దృష్టి సారించి ప్రజల అవసరాలను తీర్చాలని వేడుకుంటున్నామని గ్రామస్తులు అన్నారు.

# గ్రామాల్లో పారిశుధ్యం పట్టింపు లేని అధికారులు

## బర్దిపుర్ మాజీ సర్పంచ్ సంగం సాగర్

**మెట్టుపల్లి జగిత్యాల జిల్లా: (రిపబ్లిక్ న్యూస్)**
బిగ్రామాల్లో పారిశుధ్యం లోపిస్తున్న అదికారులకు పట్టింపు లేదని జగిత్యాల జిల్లా ఇబ్రహీంపట్నం మండలం బర్దిపుర్ మాజీ సర్పంచ్ సంగం సాగర్ అన్నారు.అదివారం అయన మాట్లాడుతూ గ్రామాల్లో పారిశుధ్యం అటకేసింది. వర్షాకాలం మొదలై నెలలు గడుస్తున్న వర్షపు నీరు ఎక్కడిక్కడ ఆగినా,డ్రెనేజీ లు తీసే దుస్తితి లేక పచ్చని గ్రామాలుగా ఆరోగ్య మారుతున్నయన్నారు. సీజనల్ వ్యాధులు సంభవిస్తు ప్రజలు ఇబ్బందులకు గురవుతున్నా పట్టింపు లేదని సాగర్ ఆరోపించారు. రాష్ట్రం కాంగ్రెస్ పార్టీ ప్రభుత్వం ఏర్పడి గత 19 నెలల అవుతున్న గ్రామాల్లో కనీస నిధులు ఇవ్వక ప్రజల అన్ని సౌకర్యాలు అసౌకర్యంగా మారాయని ఆరోపించారు.గత ప్రభుత్వం చెత్తను ఎత్తడానికి ఇచ్చిన ట్రాక్టర్లు ఎక్కడిక్కడ ఉండటం వాటిని నడిపే పరిస్థితే లేదని పంచాయతీలకు డబ్బులు ఇవ్వక ఈ దుస్తితి ఏర్పడిందని అంతే కాకుండా గ్రామాల్లో పెరుగుతున్న డెంగ్యూ,మలేరియా లాంటి వ్యాధులను అరికట్టాలని ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు.గత ప్రభుత్వంలో కరోనా కాలంలో కూడా వ్యాధిని అరికట్టిన గత ప్రభుత్వం ఈ ప్రభుత్వంలో కనీస సాధారణ వ్యాధులు రాకుండా చూసే పరిస్థితి లేకపోవడం దారుణమన్నారు.ఇప్పటికైనా గ్రామాల్లో పారిశుధ్యం పనులు పూర్తి చేసి ప్రజలను రోగాల బారి నుండి పడకుండా చూడాలని కోరారు.



# క్లబ్ ను అమ్మి రిజిస్ట్రేషన్ చేసిన వారిపై కఠిన చర్యలు తీసుకోవాలి రిజిస్ట్రేషన్ ను రద్దు చేయాలి

## సేవాదళ్ కాంగ్రెస్ పార్టీ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి అందే మారుతి బాపూజీ



**మెట్టుపల్లి: జగిత్యాల జిల్లా- రిపబ్లిక్ న్యూస్:-**
మెట్ పల్లి పట్టణంలో దాదాపు యాభై సంవత్సరాల క్రితం కొంతమంది ఊరి పెద్దమనుషులు, కాంట్రాక్టర్లు, ప్రభుత్వ ఉద్యోగులు ఒక సమూహం గా ఏర్పడి మెట్ పల్లి క్లబ్ పేరిట ఒక పేకాట క్లబ్ ను ఏర్పరిచారని అందే మారుతి బాపూజీ ఆదివారం విలేకరుల సమావేశంలో మాట్లాడుతూ మొదట్లో అది అద్దెభవనంలో కొనసాగింది, కాలక్రమేణా జూదరులు పెరగడం, అప్పట్లో పెద్దగా ప్రభుత్వ ఆంక్షలు లేకపోవడంతో అట్టి క్లబ్ ఆదాయానికి అడ్డూ అదుపూ లేకుండా పోయింది. ఇంతింతై వటుడింతై అన్న చందంగా స్వంత భవన నిర్మాణానికి దాదాపు అర ఎకరం స్థలం కొనుగోలు చేసి అందులో విలాసవంతమైన భవనాన్ని నిర్మించారు, ఆ తర్వాత నూతన భవనం ప్రారంభమైన అనంతరం అట్టి క్లబ్ యొక్క మెంబర్షిప్ కోసం జూదరులు పోటీపడి మరీ వారు అడిగినంత చెల్లించి క్లబ్ సభ్యత్వం తీసుకున్నారు. సభ్యత్వం తీసుకున్న వారిలో వివిధ రాజకీయ పార్టీలకు చెందిన నాయకులు కూడా ఉన్నారు. ఎంపీ నిధులతో కట్టిన భవాని ఎలా కూల్చివేస్తారు మున్సిపల్ కమిషనర్ ఎలా పర్మిషన్ ఇచ్చారు క్లబ్ స్థలాన్ని అమ్మి రిజిస్ట్రేషన్ చేసిన వారిపై కఠిన చర్యలు తీసుకోవాలని అందే మారుతి బాపూజీ కోరారు

# ఆల్ ఇండియా కరాటే పోటీలో సత్తా చాటిన విద్యార్థులు




**ఇబ్రహీంపట్నం:- జగిత్యాల జిల్లా (రిపబ్లిక్ న్యూస్ )**
తమిళనాడు రాష్ట్రంలోని పాండిచ్చేరి లో ఆదివారం జరిగిన ఆల్ ఇండియా ఛాంపియన్షిప్ కరాటే పోటీలలో జగిత్యాల జిల్లా ఇబ్రహీంపట్నం నుండి కరాటే మాస్టర్ పసునూరి అవినాష్ ఆధ్వర్యంలో కరాటే విద్యార్థులు పాల్గొన్నారు. కటాస్ స్పారింగ్ విభాగంలో మండల కేంద్రానికి చెందిన కుంట మధుశాలిని గౌడ్ అండర్ 21 ఇయర్స్ విభాగంలో ప్రథమ స్థానం గెలుపొందగా అండర్ 12 ఇయర్స్ విభాగంలో దండిక వికాస్ ద్వితీయ స్థానములో నిలిచారు. కరాటేలో ప్రతిభ కనబరిచిన విద్యార్థులకు ట్రోపీలను ప్రశంస పత్రాలను ఛాంపియన్షిప్ కరాటే ఆర్గనైజేషన్ నిర్వాహకులు అందజేశారు. కాగా ఆల్ ఇండియా ఛాంపియన్షిప్ పోటీలకు వివిధ రాష్ట్రాల నుంచి 1500 ల మంది కరాటే విద్యార్థులు పాల్గొన్నట్లు వారు తెలిపారు. ఈ కార్యక్రమంలో జగిత్యాల డిస్ట్రిక్ట్ ఇన్స్ట్రక్టర్ మాస్టర్ పసునూరి అవినాష్ విద్యార్థిని విద్యార్థులు పాల్గొన్నారు. గెలుపొందిన విద్యార్థులను గ్రామస్తులు పలువురు అభినందించారు.

# కోరుట్ల నియోజకవర్గ రాజకీయ పద్మశాలి ఐక్యత సమావేశం..

## ముఖ్యఅతిథిగా కోరుట్ల నియోజకవర్గ కాంగ్రెస్ పార్టీ ఇంచార్జ్ జువ్వాడి నర్సింగరావు



**ఇబ్రహీంపట్నం: జగిత్యాల జిల్లా (రిపబ్లిక్ న్యూస్)**
ఇబ్రహీంపట్నం మండల కేంద్రంలో కోరుట్ల నియోజకవర్గ రాజకీయ పద్మశాలి ఐక్యత సమావేశం నిర్వహించారు ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా కోరుట్ల నియోజకవర్గ కాంగ్రెస్ పార్టీ ఇంచార్జ్ జువ్వాడి నర్సింగరావు విచ్చేశారు ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ పద్మశాలీలు రాజకీయంగా ఎదగాలని కాంగ్రెస్ పార్టీ ప్రభుత్వం చేపట్టిన బీసీ కులగనన ద్వారా అది సాధ్యమవుతుందన్నారు కావున ప్రతి బీసీ కులగణనకు మద్దతు ఇవ్వాలన్నారు ఈ కార్యక్రమంలో జువ్వాడి నర్సింగరావు తో పాటు కాంగ్రెస్ పార్టీ హెూదాల నాయకులు కార్యకర్తలు పద్మశాలి నేతలు తదితరులు పాల్గొన్నారు.

# లయన్స్ క్లబ్ ఆధ్వర్యంలో

## 25 మంది తల్లిదండ్రుల జంటలకు ఘనంగా సన్మానం.



**మెట్టుపల్లి జగిత్యాల జిల్లా (రిపబ్లిక్ న్యూస్)**మెట్టుపల్లి లయన్స్ క్లబ్ వారి ఆధ్వర్యంలో ఈ రోజు పేరెంట్స్ డే సందర్భంగా ఖాది ఆవరణలో జరిగే గీత సత్సంగ్ గీత కార్యక్రమంలో దాదాపు 25 మంది తల్లిదండ్రుల జంటలకు ఘనంగా సన్మానం చేశారు. అనంతరం లయన్స్ క్లబ్ అధ్యక్షులు వెల్మల శ్రీనివాస్ రావు గారు మాట్లాడుతూ ఈరోజు పేరెంట్స్ డే పురస్కరించుకొని మెట్పల్లి గీత సత్సంగ్ లో 25 మంది తల్లిదండ్రులకు సన్మానం మా లయన్స్ క్లబ్ తరఫున వారికి సన్మానం చేయడం జరిగింది. ఈ సందర్భంగా మా లయన్స్ క్లబ్ మెట్పల్లి తరుపున వారికి పేరెంట్స్ డే అభినందనలు తెలియజేస్తున్నామని మా ఆధ్వర్యంలో ఇంతమంది చాలా సంతోషంగా ఉందని అన్నారు.ఈ కార్యక్రమంలో లయన్స్ క్లబ్ అధ్యక్షులు వెల్మల శ్రీనివాసరావు, కార్యదర్శి జైపాల్ రెడ్డి , కోశాధికారి వేములవాడ చంద్రశేఖర్ , ఇల్లెందుల శ్రీనివాస్, దొంతుల ఆంజనేయులు, ఇల్లెందుల కిషన్, మర్రి భాస్కర్, నాంపల్లి వేణుగోపాల్, సబ్బన్ చంద్రశేఖర్,ఆర్రౌండర్ గంగాధర్ , గీతా సత్సంగ్ అధ్యక్షులు శ్రీ చీలమంతుల చత్రపతి గారు, మహాజన్ హరీష్, గాదె రమేష్ తదితరులు పాల్గొన్నారు.

# నల్లవాగు లోని తెలంగాణ సోషల్ వెల్ఫేర్ రెసిడెన్షియల్ ఎడ్యుకేషన్ ఇన్‌స్టిట్యూషన్స్ ను

# నారాయణఖేడ్ ఎమ్మెల్యే డాక్టర్ పట్లోళ్ల సంజీవరెడ్డి సందర్శించారు





**సంగారెడ్డి జిల్లా ప్రతినిధి జులై28రిపబ్లిక్ న్యూస్**
నారాయణఖేడ్ నియోజకవర్గం
సిర్గాపూర్ మండల పరిధిలోని నల్లవాగు గ్రామం లో గల తెలంగాణ సోషల్ వెల్ఫేర్ రెసిడెన్షియల్ ఎడ్యుకేషన్ ఇన్‌స్టిట్యూషన్స్ ను సందర్శించిన నారాయణఖేడ్ శాసనసభ్యులు డాక్టర్ పట్లోళ్ల సంజీవరెడ్డి ఈ సందర్భంగా విద్యార్థులతో ముఖాముఖీగా మాట్లాడి, వారికి అందుతున్న ఆహారం, వసతి, ఇతర సౌకర్యాలపై వివరాలు అడిగి తెలుసుకున్నారు. విద్యార్థుల శ్రేయస్సు కోసం అవసరమైన మెరుగుదలలపై అధికారులకు మరియు ప్రధానోపాధ్యాయునికి సూచనలు ఇచ్చారు. అలాగే వర్ష కాలం కనుక పరిశుభ్రతను పాటించాలి త్రాగే నీరు మరియు ఆహారం విషయం లో జాగ్రత్తలు పాటించలని ఎమ్మెల్యే అన్నారు అనంతరం ఎమ్మెల్యే డైనింగ్ హాల్ లోకి వెళ్లి విద్యార్థుల కొరకు వండిన వంటల నాణ్యతను పరిశీలించారు. ఈ కార్యక్రమంలో వారితోపాటు మున్సిపల్ వైస్ చైర్మన్ దారం శంకర్ సెట్, రమేష్ చౌహాన్, యాదవ రెడ్డి మాజీ సర్పంచ్,జిత్తు రెడ్డి,రవి పాటిల్ మాజీ సర్పంచ్,బండారి సాయిలు, జైరాజ్,వీర చారి, శ్యామ్ ముదిరాజ్ యూత్ కాంగ్రెస్ నాయకులు, సంగ్రామ్ నాయక్ తదితరులు పాల్గొన్నారు .

# ప్రభుత్వం ఎన్నికల ముందు ఇచ్చిన హామీలు వెంటనే అమలు చేయాలి-సీపీఎం



**సంగారెడ్డి జిల్లా ప్రతినిధి జులై28రిపబ్లిక్ న్యూస్**
ప్రభుత్వం ఎన్నికల ముందు ఇచ్చిన హామీలు అమలు చేయాలని సీపీఎం రాష్ట్ర కార్యదర్శి డిమాండ్ చేశారు. సంగారెడ్డిలోని కేకే భవన్ లో పార్టీ సమావేశం ఆదివారం నిర్వహించారు. ఆయన మాట్లాడుతూ ప్రభుత్వ హామీలు అమలు చేసే వరకు ఆందోళన కార్యక్రమాలు చేస్తామని చెప్పారు. కేంద్ర ప్రభుత్వం అప్రజస్వామిక విధానాలు అవలంబిస్తుందని విమర్శించారు. ఈ సమావేశంలో జిల్లా కార్యదర్శి జయరాజ్, నాయకులు పాల్గొన్నారు.

# సంగారెడ్డి జిల్లాకు 58 ప్రీ ప్రైమరీ పాఠశాలలు :జిల్లా విద్యాధికారి వెంకటేశ్వర్లు



**సంగారెడ్డి జిల్లా ప్రతినిధి జులై28రిపబ్లిక్ న్యూస్**
సంగారెడ్డి జిల్లాకు 58 ప్రీ ప్రైమరీ పాఠశాలను మంజూరు చేసినట్లు జిల్లా విద్యాధికారి వెంకటేశ్వర్లు ఆదివారం ప్రకటనలు తెలిపారు. ఈ మేరకు పాఠశాల విద్యాశాఖ ఉత్తర్వులు జారీ చేసిందని చెప్పారు. ఈ విద్యా సంవత్సరం నుంచి తరగతులు ప్రారంభించేలా చర్యలు తీసుకుంటామని పేర్కొన్నారు. ఎంపిక చేసిన మండలాల్లో తరగతులు ప్రారంభించేలా చూడాలని ఎంఈఓ లకు ఆదేశించారు.

# పటాన్ చెఋవు పట్టణంలో ఘనంగా అబ్దుల్ కలాం వర్ధంతి



**సంగారెడ్డి జిల్లా ప్రతినిధి జులై28రిపబ్లిక్ న్యూస్**
సంగారెడ్డి జిల్లా పటాన్చెరు నియోజకవర్గం పటాన్ చెరు డివిజన్ పరిధిలోని డిగ్రీ కళాశాల ఆవరణలోని అబ్దుల్ కలాం వర్ధంతిని ఘనంగా నిర్వహించారు. ఈ ఈ సందర్భంగా ఆయన కాంస్య విగ్రహానికి పూలమాల వేసి ఘన నివాళులు గూడెం మధుసూదన్ రెడ్డి అర్పించారు. ఈ సందర్భంగా ఆయన చేసిన సేవలను నాయకులు కొనియాడారు. ఈ కార్యక్రమంలో మార్కెట్ కమిటీ మాజీ చైర్మన్ విజయ్ కుమార్, డిగ్రీ కళాశాల ప్రిన్సిపల్ శ్రీనివాస్ తదితరులు పాల్గొన్నారు.

# కంగ్టీ స్వేరోస్ నెట్వర్క్ కమిటీ ఎన్నుకోవడం




**సంగారెడ్డి జిల్లా ప్రతినిధి జులై28రిపబ్లిక్ న్యూస్**
"జై భీమ్" "జై స్వేరో" కంగ్టీ నారాయణఖేడ్ అసెంబ్లీ నియోజక వర్గం లోని స్వేరోస్ నెట్వర్క్ కంగటి మండల కమిటీ నీ ఎన్నుకోవడం జరిగింది,నారాయణఖేడ్ అసెంబ్లీ ప్రెసిడెంట్ రాము మరియు వైస్ ప్రెసిడెంట్ ప్రవీణ్ జిల్లా కమిటీ ఆదేశాల మేరకు మండల కమిటీ నీ ఎన్నుకోవడం జరిగింది. ఈ కమిటీ లో బాగంగా మేత్రి సాయిలు , కంగ్టీ మండల అధ్యక్షులు గా , బౌర్ర యాదువైస్ ప్రెసిడెంట్, గైని లోకేష్ జనరల్ సెక్రటరీ, సరకు యాదు ట్రెజరర్, గైని అంబధాస్ ఆర్గనైజింగ్ సెక్రటరీ, కింది దొడ్డి మోహన్ జాయింట్ సెక్రటరీ లు గా ఎన్నుకోవడం జరిగింది.

# లయన్స్ క్లబ్ ఆధ్వర్యం లో ఉచిత కంటి పరీక్ష

## పాల్గొన్న నారాయణఖేడ్ ఎమ్మెల్యే డాక్టర్ పట్లోళ్ల సంజీవరెడ్డి




**సంగారెడ్డి జిల్లా ప్రతినిధి జులై28రిపబ్లిక్ న్యూస్** నారాయణఖేడ్ నియోజకవర్గంకంగ్టి మండల పరిధిలోని తడ్కల్ గ్రామం లో లయన్స్ క్లబ్ ఆధ్వర్యం లో ఉచిత కంటి పరీక్ష నిర్వహించిన సందర్భంగా ఇట్టి కార్యక్రమంలో పాల్గొన్న నారాయణఖేడ్ శాసనసభ్యులు డాక్టర్ పట్లోళ్ల సంజీవరెడ్డి ఈ కార్యక్రమంలో వారితోపాటు మున్సిపల్ వైస్ చైర్మన్ దారం శంకర్ సెట్, రమేష్ చౌహాన్, సాయి సెట్, వెంకట్ రావు,లయన్స్ క్లబ్ సభ్యులు,మనోహర్, జ్ఞానేశ్వర్ పాటిల్, కిష్ట రెడ్డి, లయన్స్ క్లబ్ సభ్యులు తదితర ముక్య నాయకులు పాల్గొన్నారు.

# సీఎంరిలీఫ్ ఫండ్ కళ్యాణలక్ష్మి చెక్కుల ను లబ్ధిదారుకు అందజేసిన రాష్ట్ర కాంగ్రెస్ నాయకులు పట్లోళ్ల చంద్రశేఖర్ రెడ్డి






**సంగారెడ్డి జిల్లా ప్రతినిధి జులై28రిపబ్లిక్ న్యూస్:** నారాయణఖేడ్ నియోజకవర్గంమనూర్ మండలం బెల్లపూర్ గ్రామంకీ చెందిన నిజముద్దీన్ కు సీఎంరిలీఫ్ ఫండ్ చెక్ మరియు, హన్మవ్వ చెందిన కళ్యాణలక్ష్మి చెక్కులను లబ్ధిదారుకు అందజేసిన లిరాష్ట్ర కాంగ్రెస్ నాయకులు పట్లోళ్ల చంద్రశేఖర్ రెడ్డి వారితో పాటు మండలం నాయకులు మాజీ సర్పంచ్ దీంగబెర్ రెడ్డి. సిద్ధారెడ్డి యూత్ కాంగ్రెస్ అధ్యక్షులు. శ్రీకాంత్ రెడ్డి.మల్గొండ తదితరులు ఉన్నారు.

# ఆగస్టు10 న కోరుట్లలో నిర్వహించే భారత రాజ్యాంగ అవగాహన సదస్సు ను విజయవంతం చేద్దాం



**కోరుట్ల: జగిత్యాల జిల్లా:-(రిపబ్లిక్ న్యూస్)**
భారత రాజ్యాంగం దాని పూర్వాపరాలు అనే అంశంపై కోరుట్ల లో ఆగస్టు10న సినారె కళాభవన్లో జిల్లా అవగాహన సదస్సును ఏర్పాటు చేసినట్లు దాన్ని విజయవంతం చేయాలని వామపక్ష, పూలే అంబేద్కర్, మైనారిటీ, ప్రజాసంఘాల ఐక్యవేదిక నాయకులు పిలుపునిచ్చారు.
ఆదివారం సి ప్రభాకర్ భవన్లో జరిగిన సన్నాహక సమావేశంలో నిర్వహకులు మాట్లాడుతూ భారత రాజ్యాంగం కాపాడుకోవడమే లక్ష్యంగా ఈ జిల్లా సదస్సును నిర్వహిస్తున్నట్లు కావున రైతులు, కార్మికులు, విద్యార్థులు, మహిళలు, మేధావులు పెద్ద సంఖ్యలో హాజరై విజయవంతం చేయాలని కోరారు. ఈకార్యక్రమంలో చెన్న విశ్వనాథం, పేట భాస్కర్, సుతారి రాములు,చింత భూమేశ్వర్, ఎం డి ఇలాయిస్ ఖాన్, రాసకొండ పెద్ద దేవయ్య, వెల్పుల ప్రమోద్, కాయితి శంకర్, కుంసం శంకర్, ఎల్ల పోశయ్య, ఎం డి సమీర్, గని, బండ్ల గంగాధర్,రాజం తదితరులు పాల్గొన్నారు.

# సంగారెడ్డి లో పరీక్ష కేంద్రాన్ని తనిఖీ చేసినజిల్లా కలెక్టర్



**సంగారెడ్డి జిల్లా ప్రతినిధి జులై28రిపబ్లిక్ న్యూస్**
సంగారెడ్డి లోని తారా ప్రభుత్వ డిగ్రీ కళాశాలలో ఉదయం గ్రామ పాలన అధికారి లైసెన్స్ సర్వేయర్ పరీక్షలను కలెక్టర్ ప్రావీణ్య ఆదివారం పరిశీలించారు. జీపీవో పరీక్షకు 77 మందికి 62 మంది, సర్వేయర్ లైసెన్స్ పరీక్షకు 160 మందికి 129 మంది హాజరైనట్లు కలెక్టర్ తెలిపారు. అదనపు కలెక్టర్ మాధురి, డిఆర్ పద్మజ రాణి, జిల్లా పరిషత్ సీఈవో జానకి రెడ్డి పాల్గొన్నారు

# శ్రీలంక క్రికెట్ టోర్నీకి మెదక్ జిల్లా యువకుడు ఎంపిక





**సంగారెడ్డి జిల్లా ప్రతినిధి జులై28రిపబ్లిక్ న్యూస్**
మెదక్ జిల్లా చిన్న నిజాంపేట మండల కేంద్రానికి చెందిన యువ క్రికెటర్ చల్మెటి అరుణ్ తన అద్భుత ప్రతిభతో శ్రీలంకలో జరగనున్న టోర్నమెంటుకు ఎంపికయ్యాడు. మెదక్ జిల్లా %ఎజూా% ఫ్రీ శిక్షణలో ట్రైనర్ అరవింద్ పర్యవేక్షణలో శిక్షణ పొందిన అరుణ్, గత కొంతకాలంగా దేశీయంగా నిర్వహిస్తున్న క్రికెట్ టోర్నమెంట్లలో ఆఫ్ స్పిన్ బౌలింగ్ లో సత్తా చాటాడు. సెప్టెంబర్ లో శ్రీలంకలో జరగనున్న ఈ టోర్నమెంట్ లో అరుణ్ ఐదు మ్యాచ్ లలో ఆడనున్నాడు.

# అగ్రవర్ణాలకు అనుకూలంగా బీజేపీ

## : జహీరాబాద్ ఎంపీ సురేష్ షెట్కార్



**సంగారెడ్డి జిల్లా ప్రతినిధి జులై28రిపబ్లిక్ న్యూస్**
అగ్రవర్ణాలకు అనుకూలంగా బీజేపీ ఉందని జహీరాబాద్ ఎంపీ సురేష్ షెట్కార్ విమర్శించారు. ఢిల్లీలో విలేకరుల సమావేశంలో ఆదివారం మాట్లాడారు. బీసీ నాయకుడైన బండి సంజయ్ ను రాష్ట్ర అధ్యక్ష పదవి నుంచి తొలగించి కిషన్ రెడ్డికి ఇవ్వలేదని ప్రశ్నించారు. మళ్లీ అగ్రవర్ణాలకి రాష్ట్ర అధ్యక్ష పదవి ఇచ్చారని చెప్పారు. బీజేపీ అధికారంలో ఉన్న గుజరాత్ మహారాష్ట్రల్లో ముస్లింలకు రిజర్వేషన్లు లేవా అని ప్రశ్నించారు.

# సోమవారం సంగారెడ్డికి రానున్న మందకృష్ణ మాదిగ



**సంగారెడ్డి జిల్లా ప్రతినిధి జులై28రిపబ్లిక్ న్యూస్**
ఎమ్మార్పీఎస్ వ్యవస్థాపకులు పద్మశ్రీ మందకృష్ణ మాదిగ సోమవారం సంగారెడ్డిలో పర్యటిస్తారని ఆ సంఘం జిల్లా అధ్యక్షుడు బుచ్చేంద్ర ఆదివారం ఒక ప్రకటనలో తెలిపారు. మధ్యాహ్నం 2 గంటలకు పీఎస్ఆర్ గార్డెన్ లో జరిగే దివ్యాంగుల మహా గర్జన సన్నాహక సమావేశంలో పాల్గొంటారని చెప్పారు. ఎమ్మార్పీఎస్ నాయకులు, దివ్యాంగులు అధిక సంఖ్యలో పాల్గొనాలని కోరారు.

# ఎస్ ఎస్ హెూం అప్లయన్స్ నూతన షాప్ ని ప్రారంభం చేసిన కోరుట్ల నియోజకవర్గ కాంగ్రెస్ పార్టీ ఇంచార్జ్ జువ్వాడి నర్సింగరావు కాంగ్రెస్ పార్టీ సీనియర్ రాష్ట్ర నాయకులు జువ్వాడి కృష్ణా రావు



**కోరుట్ల :జగిత్యాల జిల్లా- (రిపబ్లిక్ న్యూస్)**
కోరుట్ల పట్టణ ప్రధాన రహదారి హాజీపూర్ ఆఫ్ ప్రాంతంలో నూతనంగా ఏర్పాటు చేసిన ఎస్ఎస్ హెూమ్ అప్లైయన్స్ ఫ్యాక్టరీ అప్లై నూతన షాప్ ప్రారంభోత్సవం కార్యక్రమానికి కోరుట్ల నియోజకవర్గ కాంగ్రెస్ పార్టీ ఇంచార్జ్ జువ్వాడి నర్సింగరావు కాంగ్రెస్ పార్టీ సీనియర్ రాష్ట్ర నాయకులు జువ్వాడి కృష్ణారావు విచ్చేసి రిబ్బన్ కట్ చేసి ప్రారంభించారు ఈ సందర్భంగా విచ్చేసిన జువ్వాడి బ్రదర్స్ ను ఎస్ ఎస్ హెూం అప్లయన్స్ నిర్వాహకులు శాలువాతో సన్మానించారు ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ వివిధ హెూదాల నాయకులు కార్యకర్తలు ఎస్ ఎస్ హెూమ్ నిర్వహకులు తదితరులు పాల్గొన్నారు.

# ఆన్లైన్ గేమ్స్ ఆడవద్దు

## సంగారెడ్డి జిల్లా ఎస్పీ పరితోష్



**సంగారెడ్డి జిల్లా ప్రతినిధి జులై28రిపబ్లిక్ న్యూస్**
సంగారెడ్డి జిల్లా కేంద్రంలో ఎస్పీ మాట్లాడుతు
ఆన్లైన్ గేమ్స్ ఆడవద్దని ఎస్పీ పరితోష్ పంకజ్ ఆదివారం ఒక ప్రకటనలో తెలిపారు. ఆన్లైన్ గేమ్స్ ఆడితే డబ్బులు రావని పేర్కొన్నారు. ఎట్టి పరిస్థితుల్లోను డబ్బులు పెట్టి ఆన్లైన్ గేమ్స్ ఆడవద్దని సూచించారు. క్రెడిట్ కార్డు వివరాలు ఎవరికి ఇవ్వవద్దని చెప్పారు. ఎవరైనా మోసానికి గురైతే వెంటనే పోలీసులను సంప్రదించాలని సూచించారు.

# సోమవారము సంగారెడ్డి కి రానున్న మాజీ మంత్రి హరీష్ రావు



**సంగారెడ్డి జిల్లా ప్రతినిధి జులై28రిపబ్లిక్ న్యూస్**
మాజీ మంత్రి సిద్ధిపేట ఎమ్మెల్యే హరీష్ రావు సోమవారం సంగారెడ్డిలో పర్యటిస్తారని బీఆర్ఎస్ పార్టీ వర్గాలు ఒక ప్రకటనలో తెలిపారు. సంగారెడ్డి ఎమ్మెల్యే క్యాంపు కార్యాలయానికి ఉదయం 9 గంటలకు హరీష్ రావు, ఎమ్మెల్యే చింతా ప్రభాకర్ రానున్నట్లు పార్టీ వర్గాలు పేర్కొన్నాయి. పలు సమస్యలపై జిల్లా కలెక్టర్ ను హరీష్ రావు, చింత ప్రభాకర్ కలవనున్నారు.

ప్రజా రిపబ్లిక్
ప్రతి అక్షరం ప్రజల కోసం
RNI No:/2023/87888



# రైతులకు యూరియా అందించాలి - ఏపీ రైతు సంఘం

**బండి ఆత్మకూరు, జులై 27, (రిపబ్లిక్ న్యూస్) :-** ప్రభుత్వం రైతులందరికీ యూరియా అందుబాటులో ఉంచి సకాలంలో అందించాలని ఏపీ రైతు సంఘం నాయకులు డిమాండ్ చేశారు. యూరియా కొరకను నిరసిస్తూ ఏపీ రైతు సంఘం జిల్లా కమిటీ ఆధ్వర్యంలో మండల కేంద్రం బండి ఆత్మకూరులో నిరసన చేపట్టారు. రైతు సంఘం జిల్లా కార్యదర్శి రాజశేఖర్, సిఐటియు జిల్లా నాయకులు డి. రత్నమయ్యలు నిరసనలో పాల్గొని రైతుల సమస్యలపై మాట్లాడారు. ఈ సంవత్సరం ఖరీఫ్ లో మే లోనే వర్షాలు పడడంతో రైతులందరూ ఉత్సాహంగా వ్యవసాయ పనులు చేపట్టారు. గతంలో జరిగిన నష్టాలను మర్చిపోయి కొత్తగా అప్పులు చేసి నంద్యాల జిల్లా వ్యాప్తంగా మొక్క జొన్న, సోయాబీను, మినుములు సాలు వరితదితర పంటలను సాగు చేశారన్నారు. కానీ శ్రీశైలం ప్రాజెక్టుకు నీళ్లు రావడంతో ఎస్ఆర్బిసి వెలుగోడు రిజర్వాయర్ కు ,తెలుగు గంగ, కేసి కెనాల్కు రైతుల



బండి ఆత్మకూరులో ఏపీ రైతు సంఘం రైతు నిరసన దృశ్యం

ఆందోళన ఫలితంగా నీళ్లు వదిలారు. ఈ సంతోషంతో రైతులు పంటలను కాపాడుకునే క్రమంలో జూన్ నెల ఆఖరి నుంచి జూలై 10, 15 దాకా వర్షాబావ పరిస్థితి ఏర్పడడంతో రైతులు చాలా దిగులుతూ ఉన్నటువంటి సమయంలో జిల్లా వ్యాప్తంగా విస్తారంగా వర్షాలు పడ్డాయన్నారు. వేసిన పంటలు బాగా పెరిగే సమయంలో యూరియా అందుబాటులో లేక రైతులకు ఇబ్బందులు తప్పడం లేదన్నారు. రైతులకు అవసరమైన యూరియా ప్రభుత్వ ధర రూ 266 రూపాయలకు సరఫరా చేయాలన్నారు. జిల్లాలో రైతులు యూరియా కొరత వల్ల చాలా ఇబ్బందులు పడుతూ 50 కిలోమీటర్లు దూరంలో ఉన్న ఇతర మండలాల్లో కూడా దొరుకుతుందేనని ఆశతో రైతులు పనులు వదులుకొని పోయే పరిస్థితి ఉందన్నారు. ఇలాంటి పరిస్థితుల్లో ఒక వైపు జిల్లా అగ్రికల్చర్ అధికారులు, ప్రజా ప్రతినిధులు మన జిల్లాలో కావలసినంత యూరియా అందుబాటులో ఉండే ప్రచారం చేస్తున్నారనీ మండిపడ్డారు. కానీ ఆర్బికే కేంద్రాల్లో గానీ ,సొసైటీలో గాని, ప్రైవేట్ డీలర్లను విచారించిన పది రోజులుగా యూరియా అందుబాటులో లేదని చెబుతున్నారన్నారు. జిల్లా అగ్రికల్చర్ అధికారులు ముందస్తు ప్రణాళిక లేకపోవడం యూరియా కొరతకు కారణమైందని వ్యవసాయ సంఘం నాయకులు అన్నారు. ముందస్తు ప్రణాళిక చేసినట్లయితే రైతులకు అవస్థలు ఉండేవి కాదన్నారు. యూరియా కొరత సాకుగా చూపి కొందరు డీలర్లు, దళారీలు ప్రభుత్వ ధరకు కాకుండా 350 నుంచి 500 దాకా అమ్మేటువంటి పరిస్థితి వచ్చిందని తెలిపారు. చిన్న, సన్నకారు రైతులకు యూరియా దొరికే పరిస్థితి లేదన్నారు. ఈ కార్యక్రమంలో రైతు సంఘం నాయకులు సర్వారెడ్డి, నరసింహులు, రాజు , రామచంద్రుడు, వెంకటసుబ్బయ్య, జాకీర్ హుస్సేన్, పుల్లయ్య , రైతులు పాల్గొన్నారు.

## జిల్లాలో శాంతి భద్రతల పరిరక్షణకు తోడుగా
# పోలీసుల ప్రత్యేక చర్యలు
### చెడు నడత కలిగిన షీట్ హెూల్డర్స్ కు కౌన్సిలింగ్



**నంద్యాల క్రైం, జులై 27, (రిపబ్లిక్ న్యూస్):** జిల్లాలో నేరాల నివారణకు, చెడు నడత కలిగిన వ్యక్తుల ప్రవర్తనలో మార్పు తీసుకురావడానికి, సమాజంలో శాంతి భద్రతలను మెరుగుపర్చడానికి నంద్యాల జిల్లా ఎస్పీ అధిరాజ్ సింగ్ రాణా ఆదేశాల మేరకు ఆదివారం పోలీసు అధికారులు ప్రత్యేక చర్యలు చేపడుతున్నారు. ఈ చర్యలలో



భాగంగా, జిల్లా లో వివిధ పోలీస్ స్టేషన్ల పరిధిలో నివసించే రౌడీలు, డీసీలు, కేడి, సస్పెక్ట్ షీట్ హెూల్డర్స్‌ను గుర్తించి వారికి కౌన్సిలింగ్ నిర్వహించారు. ఈ కౌన్సిలింగ్‌లో వారికి సత్ప్రవర్తన, చట్టపరమైన జీవన విధానాన్ని అవలంబించాలనే సందేశం అందజేశారు. భవిష్యత్తులో నేరాలకు పాల్పడితే కఠిన చర్యలు తప్పవని వారిని హెచ్చరించారు. మరలా మరలా నేరాలను పునరావృతం చేసే వారిపై మరింత కఠిన చర్యలు తీసుకోవడం జరుగుతుందని స్పష్టం చేశారు. చెడు నడత కలిగిన వారి యొక్క ప్రవర్తనలో మార్పు వచ్చేలా చేయడమే కాకుండా, భవిష్యత్తులో సమాజానికి మంచి సేవలను అందించాలని వారికి అవగాహన కల్పించారు. "ఇప్పటి వరకు నేర చరిత్ర గల వ్యక్తులు ఇకపై సమాజంలో మంచి పౌరులుగా మారాలని, న్యాయబద్ధమైన జీవన మార్గాన్ని అవలంబించాలని కోరారు. గతంలో చేసిన తప్పులను మరచి, భవిష్యత్తులో శాంతియుతంగా జీవించాలని సూచించారు. నిరంతరం పోలీసుల నిఘా కొనసాగించబడుతుందని, శాంతి భద్రతలకు విఘాతం కలిగిస్తే కఠిన చర్యలు తప్పవని." హెచ్చరించారు. జిల్లా పోలీస్ అధికారులు ఈ కార్యక్రమంలో పాల్గొన్న ప్రతి వ్యక్తికి తమ బాధ్యతలను వివరించి, నేర నిరోధానికి అవసరమైన చర్యలను వివరిస్తూ వారికి పలు సూచనలు, సలహాలు ఇచ్చారు.

## నంద్యాల జిల్లా వ్యాప్తంగా ఆరు పోలీస్ స్టేషన్ల పరిధిలో
# కార్డన్ అండ్ సెర్చ్ ఆపరేషన్స్ నిర్వహణ
### 55 మోటార్ సైకిళ్లు,54 క్వార్టర్ బాటిళ్లు,04 బీరు బాటిళ్లు,30 లీటర్ల నాటు సారాయి స్వాధీనం
### నేర నియంత్రణ శాంతి భద్రతల పరిరక్షణ కొరకే కార్డెన్ అండ్ సెర్చ్ ఆపరేషన్లు

**నంద్యాల క్రైం, జులై 27, (రిపబ్లిక్ న్యూస్):** శాంతిభద్రతల పరిరక్షణ నేరం నియంత్రణలో భాగంగా నేటి తెల్లవారుజామున మహానంది పోలీస్ స్టేషన్ పరిధిలోని మసీదుపురం, అవుకు పోలీస్ స్టేషన్ పరిధిలోని పిక్కిలిపల్లె తండ, ఆత్మకూరు టౌన్ పరిధిలోని కృష్ణాపురం, ఆత్మకూరు రూరల్ సర్కిల్ కొత్తపల్లి పోలీస్ స్టేషన్ పరిధిలోని గువ్వలకుంట్ల గ్రామం, నందికొట్కూరు టౌన్ పరిధిలోని మల్యాల గ్రామం, నందికొట్కూరు రూరల్ సర్కిల్ మిడుతూరు పోలీస్ స్టేషన్ పరిధిలోని వీపనగండ్ల మొదలగు ఆరు పోలీస్ స్టేషన్ ల పరిధిలో ఆయా సర్కిల్ ఇన్స్పెక్టర్, సబ్ ఇన్స్పెక్టర్ వారి ఆధ్వర్యంలో కార్డెన్ అండ్ సెర్చ్ ఆపరేషన్ నిర్వహించడం జరిగింది.

**కార్డెన్ అండ్ సెర్చ్ ఆపరేషన్ వివరాలు**

మహానంది సబ్ ఇన్స్పెక్టర్ మసీదుపురం గ్రామం నందు సరైన ధ్రువపత్రాలు లేని 05 మోటర్ వాహనాలు స్వాధీనం. అవుకు పోలీస్ స్టేషన్ సబ్ ఇన్స్పెక్టర్ పిక్కిలపల్లి తండా గ్రామం నందు సరైన ధ్రువపత్రాలు లేని 08 మోటార్ సైకిల్లు ,30 లీటర్ల నాటు సారాయిని స్వాధీనం చేసుకోవడం జరిగింది. ఆత్మకూర్ టౌన్ సిఐ, ఎస్ఐ, సిబ్బంది ఆత్మకూర్ టౌన్, కృష్ణాపురం నందు సరైన రికార్డులు లేని 12 బైక్‌లు, 04 బీర్లు, 04 (180 ఎం.ఎల్) బాటిళ్లను స్వాధీనం చేసుకున్నారు. కేసు నమోదు చేయబడుతోంది. ఆత్మకూర్ రూరల్ సీఐ, ఎస్ఐ కొత్తపల్లి, సిబ్బంది గువ్వలకుంట్ల గ్రామం, కొత్తపల్లి మండలం లో సరైన రికార్డులు లేని 13 బైక్‌లను 15 (180 ఏం. ఎల్) బాటిళ్లనుస్వాధీనం చేసుకున్నారు. కేసు నమోదు చేయబడుతోంది. నందికొట్కూరు యుపిఎస్ సిఐ, ఎస్ఐ సిబ్బంది మల్యాల గ్రామం, నందికొట్కూరు మండలంలో నుండి సరైన



రికార్డులు లేని 10 మోటార్ సైకిళ్ళు, 12 (180 మి.లీ) బాటిళ్ళు స్వాధీనం చేసుకున్నారు. కేసు నమోదు చేస్తున్నారు. నందికొట్కూరు రూరల్ సిఐ, ఎస్ఐ మిడ్తూరు లివీపనగండ్ల గ్రామం, మిడ్తూరు మండలంలో సరైన రికార్డులు లేని 07 బైక్ లు మరియు గద్దల నవీన్ వద్ద నుండి 21 (180 మి.లీ) బాటిళ్ళు స్వాధీనం చేసుకున్నారు. కేసు నమోదు చేస్తున్నారు. ఈ 06 ప్రదేశాలలో సరైన డాక్యుమెంటేషన్ లేని 55 మోటార్ సైకిళ్ళు 54 (180 మి.లీ), 04 బీరు బాటిళ్ళు, 30 లీటర్ల నాటుసారయి స్వాధీనం చేసుకున్నారు. కేసులు నమోదు చేయడం జరుగుతుంది. ఈ సందర్భంగా రౌడీ షీటర్లు, అనుమానితులు, నేర చరిత్ర గల వారి ఇల్లులను క్షుణ్ణంగా తనిఖీ చేయడం జరిగింది. చట్ట వ్యతిరేక కార్యకలాపాలకు పాల్పడితే కఠిన చర్యలు తీసుకుంటామని పోలీసులు హెచ్చరించారు. రౌడీ షీటర్లు, ట్రబుల్ మాంగర్లకు కౌన్సిలింగ్ నిర్వహించారు. అసాంఘిక కార్యక్రమాలకు పాల్పడితే కఠిన చర్యలు తీసుకుంటామని హెచ్చరించారు. సైబర్ నేరాలు, పోక్సో చట్టం, చైల్డ్



మ్యారేజెస్, మాదకద్రవ్యాలు వాటి వల్ల కలిగే నష్టాలు, రోడ్డు భద్రత, సీసీటీవీ కెమెరాల ఏర్పాటు, శక్తి యాప్ వల్ల ప్రయోజనాలు టోల్ ఫ్రీ నంబర్ లపై ప్రజలకు అవగాహన కల్పించారు. అసాంఘిక కార్యకలాపాలకు సంబంధించి, అనుమానితుల గురించి, ప్రజలు డయల్ 112 ద్వారా పోలీస్ శాఖకు సమాచారం అందించాలని సూచించారు. "నేర నియంత్రణ కోసం కార్డెన్ సెర్చ్ ఆపరేషన్స్ నిరంతరం జరుగుతాయి. ప్రజలు పోలీసులకు సహకరించాలి. చట్టాన్ని ఉల్లంఘించేవారిపై కఠిన చర్యలు తీసుకుంటాం" అని ఆత్మకూరు డిఎస్పి రామంజినాయక్ తెలిపారు.

# నేడు కలెక్టరేట్లో ప్రజా ఫిర్యాదుల పరిష్కార వేదిక
### అర్జీలను meekosam.ap.gov.in వెబ్సైట్ నందు నమోదు చేసుకోవచ్చు
### అర్జీల పరిష్కార సమాచారం కోసం టోల్ ఫ్రీ నెంబర్ 1100 కు ఫోన్ చేసి సంప్రదించవచ్చు
### జిల్లా కలెక్టర్ రాజకుమారి గణియా

**నంద్యాల, జూలై 27( రిపబ్లిక్ న్యూస్)::-** ఉదయం 9-30 గంటలకు నంద్యాల జిల్లా కేంద్రంతో పాటు మండల, డివిజన్ కేంద్రాలు, మునిసిపల్ కార్యాలయాల్లో కూడా ప్రజా ఫిర్యాదుల పరిష్కార వేదిక (పబ్లిక్ గ్రీవెన్స్ రెడ్రెస్సల్ సిస్టం) కార్యక్రమం ద్వారా ప్రజల నుండి విజ్ఞప్తులు స్వీకరించనున్నట్లు జిల్లా కలెక్టర్ రాజకుమారి గణియా ఆదివారం ఒక ప్రకటనలో తెలిపారు. అర్జీదారులు తమ దరఖాస్తులను జిల్లా కలెక్టరేట్ కు వచ్చే అవసరం లేకుండా meekosam.ap.gov.inలో ఆన్లైన్ ద్వారా కూడా సమర్పించవచ్చునన్నారు. దరఖాస్తు పరిష్కారం కాకున్నా, పరిష్కారం ఏ దశలో ఉందో ప్రస్తుత సమాచారం ఆన్లైన్లో తెలుస్తుందని లేదా టోల్ ఫ్రీ నెంబర్ 1100 ను సంప్రదించి



తెలుసుకోవచ్చన్నారు. అర్జీదారులు తమ అర్జీలను సంబంధిత మండల, డివిజన్, మున్సిపాలిటీలలో అధికారులకు ఇవ్వాలని కలెక్టర్ సూచించారు. మండల, డివిజన్ స్థాయిలలో సమస్యలు పరిష్కారం కాని అర్జీదారులే జిల్లా కేంద్రంలో జరిగే ప్రజా సమస్యల పరిష్కార వేదిక కార్యక్రమానికి రాగలరని తెలిపారు. ఉదయం 9-30 గంటలకు అధికారులందరూ తప్పనిసరిగా ఈ కార్యక్రమానికి హాజరుకావాలని కలెక్టర్ ఆ ప్రకటనలో పేర్కొన్నారు.

## తెలంగాణ పోలీస్ శాఖ ఆధ్వర్యంలో
# కొప్పుల ప్రసాద్ కు సన్మానం..

**నంద్యాల జూలై 27 (రిపబ్లిక్ న్యూస్) :** తెలంగాణ పోలీస్ శాఖ మరియు జాతీయ తెలుగు సారస్వత పరిషత్, జ్యోతి జాతీయ తెలుగు దినపత్రిక సంయుక్త ఆధ్వర్యంలో "పోలీసులు - సామాజిక బాధ్యత"అధికారులు - బాధ్యతలు " అనే అంశం పైన పోలీస్ అధికారుల కార్యాలయం మెస్, మసాబ్ ట్యాంక్, హైదరాబాదులో కవి సమ్మేళనం ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమానికి నిర్వాహకుల ఆహ్వానం మేరకు నంద్యాలకు చెందిన రచయిత




కొప్పుల ప్రసాద్ పాల్గొని కవితా గానం చేశారు. అనంతరం రచయితను నిర్వాహకులు ఘనంగా సన్మానం చేయడం జరిగింది. ఈ కార్యక్రమంలో మేనేజింగ్ డైరెక్టర్ ఎం రమేష్ ఐ.జి.పి గారు,పోలీస్ అధికారులు,నటుడు చంద్రహాసన్, తెలుగు సారస్వత పరిషత్ వ్యవస్థాపక అధ్యక్షులు కే శివరాజు రాంప్రసాద్కార్యనిర్వాహక సభ్యులు కే. సుధీర్ పాల్గొన్నారు. ఈ సందర్భంగా రచయిత కొప్పుల ప్రసాద్ ను న్యూక్లియస్ కళాశాలల యాజమాన్యం శ్రీ మురళీధర్ రెడ్డి, వాసుదేవ రెడ్డి , తెలుగు పండిట్ అన్నెం శ్రీనివాస రెడ్డి కవి నరేంద్ర, కళారాధన కార్యదర్శి డాక్టర్ రవి కృష్ణ, అంతర్జాతీయ శాస్త్రవేత్త రవీంద్రనాథ్ కవులు కళాకారులు అభినందనలు తెలిపారు.

## మహానంది క్షేత్ర ఆర్యవైశ్య సత్ర సంఘం
# నూతన సభ్యుల ప్రమాణ స్వీకారం

**మహానంది, జూలై27,( రిపబ్లిక్ న్యూస్):** మహానంది క్షేత్ర ఆర్యవైశ్య సత్ర సంఘం నూతన కార్యవర్గ సభ్యుల ప్రమాణ స్వీకారం .వంశపారంపర్య అధ్యక్షులు ఆత్మకూరు సుదర్శనం శెట్టి , జనరల్ సెక్రటరీగా నెరవాటి రవికుమార్ , అదనపు జనరల్ సెక్రటరీ రాచమడుగు వెంకటసుబ్బయ్య, కోఆర్డినేషన్ చైర్మన్ బింగి మల్ల సుబ్బ లక్ష్మయ్య , చిత్తులూరి



శేషపాణి, కె వి ఎస్ ఎస్ కృష్ణమూర్తి , కాలువ నాగరాజు , కోశాధికారి పరుచూరి కోదండపాణి , సహాయ కోశాధికారి పుణ్యమూర్తి మల్లికార్జున ,పసుపుల రాజశేఖర్ ,ఉపాధ్యక్షులు శరణా రాధాకృష్ణ , సముద్రాల పాండురంగయ్య , కాల్వ శివ కేశవులు, వంకదారి త్రివిక్రమ్, కార్య దర్శులు మసూరి చంద్రమోహన్, బొగ్గరపు సత్యనారాయణ,గోప జయప్రకాశ్ ,ఆదవేణి మురళి , కూరాకు రాజశేఖర్ ,సముద్రాల విజయ్ ,భవనాశి వెంకట రమణయ్య , మరియు కార్యవర్గ సభ్యుల ప్రమాణ స్వీకారం జరిగినది.

# విజయవంతమైన ప్రాంతీయ వైద్య వైజ్ఞానిక సదస్సు

### . ప్రారంభించిన ఎన్టీఆర్ వైద్య విశ్వవిద్యాలయ వైస్ ఛాన్స్ లర్ డాక్టర్ చంద్రశేఖర్
### . వైద్యార్హతలు లేని వారు వైద్యం చేస్తే కఠిన చర్యలు: ఆంధ్రప్రదేశ్ మెడికల్ కౌన్సిల్ చైర్మన్ డాక్టర్ శ్రీహరి రావు.
### . సామాజిక సేవలలో ఐఎంఏ ముందు ఉంటుంది: డాక్టర్ నందకిషోర్ ఐఎంఏ రాష్ట్ర అధ్యక్షులు
### . ఆధునిక వైద్య పరిణామాలపై వైద్యులకు అవగాహన కోసమే వైద్య సదస్సుల నిర్వహణ: డాక్టర్ రవి కృష్ణ, సదస్సు నిర్వాహక చైర్మన్

**నంద్యాల జులై 28( రిపబ్లిక్ న్యూస్) :** ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర ఇండియన్ మెడికల్ అసోసియేషన్, ఆంధ్రప్రదేశ్ మెడికల్ కౌన్సిల్ సంయుక్త ఆధ్వర్యంలో నంద్యాల ఐఎంఏ నిర్వహణలో ఆదివారం స్థానిక సౌజన్య కన్వెన్షన్ హాల్ లో నిర్వహించిన ఒకరోజు ప్రాంతీయ వైద్య వైజ్ఞానిక సదస్సు విజయవంతమైంది.

ఈ సందర్భంగా ఐఎంఏ రాష్ట్ర శాఖ అధ్యక్షులు డాక్టర్ జి.నందకిషోర్ అధ్యక్షతన జరిగిన ప్రారంభోత్సవ కార్యక్రమంలో డాక్టర్ ఎన్టీఆర్ వైద్య విశ్వవిద్యాలయ వైస్ ఛాన్స్ లర్ డాక్టర్ చంద్రశేఖర్, ఆంధ్ర ప్రదేశ్ రాష్ట్ర మెడికల్ కౌన్సిల్ చైర్మన్ డాక్టర్ శ్రీహరి రావు విశిష్ట అతిథులుగా పాల్గొని జ్యోతి ప్రతి వలన చేసి సదస్సు ప్రారంభించారు. తొలుత భారత వైద్య పితామహుడు డాక్టర్ బి. సి. రాయ్ చిత్రపటానికి పూలమాలవేసి నివాళు లర్పించారు. ఈ సందర్భంగా ఎన్టీఆర్ వైద్య విశ్వవిద్యాలయ ఉపకులపతి డాక్టర్ చంద్రశేఖర్ మాట్లాడుతూ వైద్యులు వైద్య రంగంలో వస్తున్న నూతన పరిణామాలపై నిత్యం అవగాహన పెంచుకోవడం ఉండటం చాలా అవసరమని, తద్వారా ప్రజలకు మరింత మెరుగైన వైద్య సేవలను అందించడానికి ఇది దోహదం చేస్తున్నారని అన్నారు. వైద్య సదస్సులు నిర్వహించడం జరుగుతుందన్నారు.

ఆంధ్రప్రదేశ్ మెడికల్ కౌన్సిల్ చైర్మన్ డాక్టర్ డి. శ్రీహరి రావు మాట్లాడుతూ ప్రతి వైద్యుడు 5 సంవత్సరాలకు ఒకసారి మెడికల్ రిజిస్ట్రేషన్ రెన్యువల్ చేసుకోవలసిన అవసరం ఉంటుందని, దీనికోసం వైద్య సదస్సులకు హాజరైనట్టుగా సంవత్సరానికి ఆరు పాయింట్ల చొప్పున ఐదు సంవత్సరాలకు 30 పాయింట్లు తప్పనిసరిగా ఉండాలని అందుకే, ఈ నిరంతర వైద్య విద్యా కార్యక్రమాలకి వైద్యులు హాజరు కావడం తప్పనిసరి అని అన్నారు. ఎటువంటి వైద్య అర్హతలు లేని వారు, ప్రాథమిక చికిత్సకు అనుమతి ఉన్నవారు తమ పరిధి దాటి వైద్యం చేసి రోగులకు నష్టం కలిగిస్తే కౌన్సిల్ కఠిన చర్యలు



సదస్సులో ప్రసంగిస్తున్న ఆంధ్రప్రదేశ్ మెడికల్ కౌన్సిల్ చైర్మన్ డాక్టర్ శ్రీహరి రావు.

తీసుకుంటుందని అన్నారు. వైద్యులు రిజిస్ట్రేషన్ చేసుకోవడం కోసం, రెన్యువల్ చేసుకోవడానికి విజయవాడ కౌన్సిల్ ఆఫీస్ కి రావాల్సిన అవసరం లేకుండా జిల్లాలలోనే తమ సిబ్బందిని తీసుకువచ్చి రిజిస్ట్రేషన్ చేయిస్తున్నామని , ఇది తాను మూడు మాసాల క్రితం చైర్మన్ పదవి చేపట్టిన తర్వాత తీసుకున్న వినూత్న నిర్ణయం అని అన్నారు.

రాష్ట్ర ఐఎంఏ అధ్యక్షులు డాక్టర్ నందకిషోర్ మాట్లాడుతూ ఆంధ్రప్రదేశ్లోని 100 ఐఎంఏ శాఖల ద్వారా సామాజిక సేవలను చేపట్టడం జరిగిందని ,ప్రజల ఆరోగ్య పరిరక్షణలో తమ వంతు పాత్ర నిర్వహిస్తున్నామని తెలిపారు. సదస్సు నిర్వాహక కమిటీ చైర్మన్ డాక్టర్ రవి కృష్ణ, ఐఎంఏ నంద్యాల అధ్యక్షులు డాక్టర్ మధుసూదన రావు, నిర్వాహక కార్యదర్శి డాక్టర్ మధుసూదన్ రెడ్డి మాట్లాడుతూ నంద్యాలలో గతంలో ప్రాంతీయ, రాష్ట్రస్థాయి వైద్య సదస్సులు నిర్వహించామని ఇప్పుడు తిరిగి ఈ ప్రాంతీయ వైద్య సదస్సును నిర్వహించడం ద్వారా ఈ ప్రాంతంలోని వైద్యులకు ఆధునిక వైద్య పరిణామాలపై అవగాహన పెంచడానికి



దోహదం చేస్తుందన్నారు.

ఈ ప్రారంభోత్సవ కార్యక్రమంలో ఐఎంఏ రాష్ట్ర కార్యదర్శి డాక్టర్, జాతీయ సి.జి.పి. డీన్ డాక్టర్ వి.ఎస్.ప్రసాద్, ఐఎంఏ వైద్య కుటుంబ సంక్షేమ పథకం చైర్మన్ డాక్టర్ కిషోర్, రాష్ట్ర ఉపాధ్యక్షులు డాక్టర్ విజయభాస్కర్ రెడ్డి, సైంటిఫిక్ కమిటీ చైర్మన్ డాక్టర్ అనిల్ కుమార్, ఏపీ మెడికల్ కౌన్సిల్ పరిశీలకురాలు డాక్టర్ శ్రీదేవి, రాష్ట్ర ఐఎంఏ సంయుక్త కార్యదర్శి డాక్టర్ హేమలత, నంద్యాల ఐఎంఏ కార్యదర్శి డాక్టర్ పనిల్ కుమార్, అధిక సంఖ్యలో వివిధ ప్రాంతాల నుంచి వచ్చిన వైద్య ప్రతినిధులు పాల్గొన్నారు.

**సదస్సులో వివిధ అంశాలపై ప్రసంగించిన వైద్య నిపుణులు:**

ఒమేగా క్యాన్సర్ ఆసుపత్రి క్యాన్సర్ నిపుణులు డాక్టర్ రవీంద్ర, అపోలో ఆసుపత్రి న్యూరో ఇంటర్వెన్షనల్ రేడియాలజిస్ట్ డాక్టర్ సురేష్, హైదరాబాద్ యశోద ఆసుపత్రి హెమటాలజీ నిపుణులు డాక్టర్ అశోక్, అపోలో ఆసుపత్రి న్యూరో సర్జన్ డాక్టర్ ధనుంజయ రావు,శాంతిరాం వైద్య కళాశాల మైక్రో బయాలజీ ప్రొఫెసర్ డాక్టర్ శ్రీదేవి,కర్నూలు విశ్వభారతి వైద్య కళాశాల సర్జరీ ప్రొఫెసర్ డాక్టర్ బి.జి.రాహుల్, నంద్యాల ఉదయానంద ఆసుపత్రి గుండె వైద్య నిపుణులు డాక్టర్ రామేశ్వర్ రెడ్డి, నంద్యాల మధుమణి చెవి ముక్కు గొంతు శస్త్ర చికిత్స నిపుణులు డాక్టర్ చిత్తలూరి మణిదీప్, శాంతిరాం వైద్య కళాశాల ప్లాస్టిక్ సర్జన్ డాక్టర్ హర్షవర్ధన్ రెడ్డి, డాక్టర్ సహదేవుడు సదస్సులో వివిధ అంశాలపై ప్రసంగించారు.

printed and published by B.Nagendra on behalf of m/s bojja publications # 14-73, Nelliveedhi, Nandyal District, Nadyal printed at Shop No:26, Sri Nidhi Tiffen Centere Opp, Srinivasa Complex, Nandyal (Dist) AP. pin-code - 518501. EDITOR: BOJJANAGENDRA, RNI No: RNI No:/2023/87888 Phone No: +91 99488 14188, Email id: prajarepublic@gmali.com